


# 50 శాతం రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఎలాంటి హక్కులు లేకుండా, కేవలం ధనికులకు మాత్రమే అన్ని హక్కులను కలిగి ఉండే స్వాతంత్ర్యానికి ముందునాటి పరిస్థితులను తిరిగి స్థాపించేందుకు బీజేపీఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఉపాధి అవకాశాలను దూరం చేసి దళిత, బీసీ, గిరిజన వర్గాలను మరోసారి బానిసలుగా మార్చాలని కేంద్రం చూస్తోందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే 50శాతం రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేయడం సహా కులగణన చేపడతామన్నారు. తెలంగాణలో తాము అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామన్నారు. విద్యా వైద్య రంగాల ప్రైవేటీకరణకు యజమాని ఎవరు? మన దేశంలో విద్యావ్యవస్థ స్టాంపులు, సర్టిఫికేషన్ల వ్యవస్థలా మారింది. ఆ సర్టిఫికెట్లు పొందిన తర్వాత, లక్షల రూపాయలను కోటీశ్వరులకు చెల్లించిన తర్వాత, తమ పిల్లలకు ఉద్యోగం వస్తుందని కోట్ల మంది ప్రజలు భావిస్తున్నారు. ఇది పచ్చి అబద్ధం. మీ పిల్లలు ఏం చేసినా ఈ దేశంలో ఉపాధిని పొందలేరు. కోటీశ్వరులు దేశ ఉపాధి వ్యవస్థను ధ్వంసం చేసేశారు. ఐఐటీ, ఐఐఎం విద్యార్థులకే ఉపాధి లభించకపోతే ఇక మిగిలినవారు ఎలా ఉద్యోగాలు సాధిస్తారు?' అని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను మోదీ సర్కార్ అవమానిస్తోందని వ్యాఖ్యానించారు.

**రాజ్యాంగంపై ప్రధాని మోడీ కుట్ర - సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**

రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నారని ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నాల్లోనే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అయితే రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని అన్నారు. ఇండోర్ లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు...రాజ్యాంగాన్ని మార్చాలని మోడీ ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదన్నారు. ఆనాడు బ్రిటిష్ర నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు.. భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారన్నారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలి రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని ఇది ఇది ఒక యుద్ధం అన్నారు. ఈ యుద్ధం గాంధీ పరివార్ కు గాడ్సే పరివార్ మధ్య జరుగుతున్నదన్నారు. గాడ్సే పరివార్ వైపు నుంచి మోడీ... గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారని అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలబడాలన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాలీలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మాణిక్ రావు ఠాక్రే, దీపాదాస్ మున్షీ, దిగ్విజయ్ సింగ్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు.



## రియాల్టీ వ్యాపారిని కొట్టిన ఈటల

### కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఈటల పిటిషన్

**హైదరాబాద్, మహా :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈటల రాజేందర్ ఇటీవల పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చేయి చేసుకున్న విషయం తెలిసిందే. ఏకశిలా నగర్‌లో సామాన్యుల భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పైగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు గూండాలను, కుక్కలను పెట్టి ఏకశిలానగర్ వాసులను బెదిరిస్తున్నారని, ఈ క్రమంలో వారి వద్దకు వెళ్లిన సమయంలో వారి తీరు పట్ల ఆగ్రహంతో చేయి చేసుకున్నట్లు ఈటల ఇదివరకే తెలిపారు. అయితే రియాల్టీ వ్యాపారిపై దాడి నేపథ్యంలో పోచారం పోలీసులు కేసు నమోదు చేశారు. వాచ్‌మన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఈటల రాజేందర్ హైకోర్టును ఆశ్రయించారు.

# కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం

**రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఏ పేరు పెట్టుకున్నా ఇబ్బంది లేదు**

కేంద్రమే నేరుగా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సిద్ధం

పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ అన్యాయం చేయబోం

పద్మ అవార్డుల జాబితా పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలి

గద్దర్‌కు అవార్డు ఎట్లా ఇస్తాం? .. ప్రజలకు వాస్తవాలన్నీ అర్థమయ్యాయి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మహా :** కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లు మార్చితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వంతో ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందని స్పష్టం చేశారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ అన్యాయం చేయబోమని ఉద్ఘాటించారు. పద్మ అవార్డులకు ప్రతిపాదించే వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నీ ఆలోచించి పంపాలని సూచించారు. నక్సల్స్ భావజాలమున్న గద్దర్ వందలాది మంది బీజేపీ కార్యకర్తల చావులకు కారణమయ్యారని, అట్లాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ ను మరోసారి రగిలించి లబ్ది పొందాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూస్తున్నాయని, కానీ ప్రజలందరికీ ఈ విషయం అర్థమైందన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం ఆవాస్ యోజన వంటి కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మార్చాలనుకుంటోందని సంజయ్ తెలిపారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోందంటూ అలాంటప్పుడు గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేందన్నారు. రేషన్ దుకాణాలలో, రేషన్ కార్డులపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరని నిలదీశారు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదని, కాంగ్రెస్ కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదనమి వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరిగిందన్నారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని తెలిపారు. 6 గ్యారంటీలపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని, మండలానికి ఒక గ్రామంలోనే 4 పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంటి అని ప్రశ్నించారు. మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లేయలేదా?. రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా?. రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం అని సంజయ్ వ్యాఖ్యానించారు. గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేసి నిధులు విడుదల చేస్తే కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా అని నిలదీశారు.

### గద్దర్‌కు అవార్డు ఎందుకివ్వాలి

పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని సంజయ్ సలహా ఇచ్చారు. గద్దర్ కు ఎట్లా పద్మ అవార్డు ఇస్తామనుకున్నారన్నారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను కాల్చి చంపించారో తెలియదా? వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్య బద్దంగా ఆందోళన చేస్తే నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అని సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణ సెంటిమెంట్ తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నాయంటూ తెలంగాణ సెంటిమెంట్ తో ఎవరు లాభపడ్డారో ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందన్నారు. ఇక ఆ పార్టీల మాటలను ప్రజలు నమ్మరన్నారు.

## ఎన్నిసార్లు మాట మారుస్తారు..?

**మహా:** రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు ఫైరయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. పథకాల అమలులో ఎన్నిసార్లు మాట మారుస్తారని, ఇంకెంత కాలం ప్రజలను మోసం చేస్తారని ఆయన మండిపడ్డారు. మాట తప్పడం, మడిమ తిప్పడం.. ఇదేనా కాంగ్రెస్ పాలన మార్క్ అంటూ ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే 2023, డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించారు గానీ, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత దానికి 2024, ఆగస్టు 15కు వాయిదావేశారని ఆయన అన్నారు. తీరా ఆ తేదీ వచ్చేనాటికి దసరా వరకు మాఫీ చేస్తామని మాటమార్చారంటూ హరీశ్ రావు విమర్శించారు. రైతు రుణమాఫీ చేశామంటూ చెప్పుకుంటున్నారు కానీ, నేటికీ 20 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ అందలేదని హరీశ్ రావు గుర్తు చేశారు. రైతు భరోసా విషయంలోనూ ఇదే జరిగిందన్నారు. ప్రభుత్వం రాకముందు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడు తీసుకుంటే రైతుబంధు రూ. 10 వేలు, అదే డిసెంబర్ 9 తర్వాత అయితే రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామంటూ ఊదరగొట్టారని విమర్శించారు. వానాకాలం రైతు భరోసా ఎగరవేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తామని చెప్పారని, దానిని జనవరి 26కు అంటూ మాట మార్చారన్నారు. ఇప్పుడు మళ్లీ దానిని మార్చి 31 వరకు అంటున్నారని ఆయన మండిపడ్డారు. దీంతో రైతులకు భరోసా లేకుండా పోతుందన్నారు. వీటితోపాటు ఆసరా రూ. 4 వేలు, తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500, విద్యా భరోసా కార్డు, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవన్నీ ఇందిరమ్మ రాజ్యంలో ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కూడా గుర్తించాలి

**మహా:** పద్మ అవార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.." పద్మ అవార్డులలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చూపుతూనే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సులను లెక్కచేయకుండా అవార్డులను ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రాధాన్యత కల్పిస్తూ తెలంగాణకు ఇవ్వాల్సినవి ఇవ్వకుండా ఉండడానికి చూస్తుంటే, రాష్ట్రంలో ప్రభుత్వ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుర్తింపు లేనట్టుగా అనిపిస్తుంది. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేబినెట్ మినిస్టర్లు ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్రానికి పద్మ అవార్డులు ఇవ్వకపోవడం ఆలోచించాల్సిన విషయం. గత పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో ఉన్నవారికి వైర్యం ఉందేమో, ఇప్పుడు మా ప్రభుత్వం ఏర్పాటు తరువాత వారికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యతను ఇస్తున్నా కూడా మా సిఫార్సులను పట్టించుకోకపోవడం తప్పుబడుతున్నాం. బీజేపీ వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉంది. రానున్న బడ్జెట్లో కూడా తెలంగాణ రాష్ట్రాన్ని గుర్తుపెట్టుకోవాలి విభజన హామీలు, తెలంగాణ ప్రజలు కూడా టాక్సీలు కడుతున్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మెరుగైన టాక్స్ లు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. తెలంగాణను, తెలంగాణ ఆత్మగౌరవాన్ని గుర్తించాల్సిన బాధ్యత ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేబినెట్ మినిస్టర్ల పైన ఉంది' అని చామల అన్నారు.



## ఆర్టీసీలో సమ్మె సైరన్ నోటీసు ఇచ్చిన జేఏసీ

### పెరిగిన పని గంటలను తగ్గించాలి

- రెండు పీఆర్ సీలు అమలు చేయాలి
- సీసీఎస్, పీఎఫ్ డబ్బులను చెల్లించాలి
- ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీనే కొనుగోలు చేయాలి
- ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు జరపాలి
- హామీలన్నీ అమలు చేయాలని సమ్మె నోటీసులో పేర్కొన్న జేఏసీ

**హైదరాబాద్, మహా :** ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల జేఏసీ ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చింది. బస్ భవన్‌లో అధికారులకు కార్మిక సంఘం నేతలు సోమవారం సమ్మె నోటీసు ఇచ్చారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటీస్ లో పేర్కొంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీలు అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. అలాగే సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ. 2,700 కోట్లు వెంటనే చెల్లించాలని కూడా వారు డిమాండ్ చేశారు. వీటిని నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాలు నోటీసుల్లో పేర్కొన్నాయి. ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు భారీ ఎత్తున బస్ భవన్ వద్దకు రావడంతో పోలీసులను భారీ సంఖ్యలో మోహరించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపణలు చేసింది. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయని జేఏసీ అసహనం వ్యక్తం చేసింది. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసింది. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్లను రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల డిమాండ్ చేశాయి.

ఆర్టీసీ పరిరక్షణకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సమ్మె నోటీస్ ఇవ్వాలని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ గతంలోనే నిర్ణయించింది. ఈనెల 22న బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్‌ఛైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎండీ మౌలానా ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా, తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుచేయలేదని వారు విమర్శించారు. ప్రైవేట్ సంస్థల ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో కార్పొరేట్ సంస్థలకు ఆర్టీసీని కట్టబెడుతున్నారని ప్రధానంగా ఆరోపించారు. ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడం, ఎలక్ట్రిక్ బస్సుల డిస్కౌంట్ పేరుతో రూ. కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటు పెట్టుబడి దారులకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎస్‌డబ్ల్యూసీ ఐఎన్‌టీయూసీ, ఎస్‌డబ్ల్యూసీ సీఐటీయూ ప్రధాన కార్యదర్శులు రాజిరెడ్డి, వీఎస్‌రావు గతంలోనే తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతను అందించాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న రాయితీ, ప్రోత్సాహకాలను నేరుగా ఆర్టీసీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై హైకోర్టులో పిల్

- పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకే పరిమితం చేయడంపై అభ్యంతరం
- పట్టణాలు, పురపాలికల్లోని వారికి వర్తింప చేయాలని పిటిషన్

**హైదరాబాద్, మహా :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించింది. గత ప్రభుత్వాలకు భిన్నంగా భూమి లేని వ్యవసాయ కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఈ పథకాన్ని ప్రారంభించిన మరుసటి రోజే తెలంగాణ ప్రభుత్వానికి షాక్ ఇస్తూ ఈ పథకంపైన హైకోర్టులో పిల్ దాఖలైంది. నారాయణపేటకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపైన హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కేవలం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు మాత్రమే వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, పట్టణాలు, పురపాలికల్లో ఉన్న రైతు కూలీలకు ఇవ్వడం లేదని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. వారు కూడా రైతు కూలీలేనని, వారిని ప్రభుత్వం ఎలా విస్మరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 129 పురపాలికల్లో ఉన్న దాదాపు 8 లక్షల మందికిపైగా రైతు కూలీలు నష్టపోతున్నారని వారు కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. గ్రామాలలో ఉన్న వారికే పథకాన్ని వర్తింప చేయడం సరైనది కాదని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. అంతే కాదు కేవలం గ్రామాల్లోని వారికే ఈ పథకాన్ని వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటిషనర్ న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశం**

ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుపై నాలుగు వారాలలోగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చిన హైకోర్టు దీనిపైన కౌంటర్ దాఖలు చేయవలసిందిగా కోరింది.

## సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదం

### అధికారులపై వేటు

**జయశంకర్ భూపాలపల్లి, మహా :** శ్రీకాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో సింగర్ మధుప్రియ సాంగ్ షూటింగ్ వివాదంలో మీడియా ప్రసారం చేసిన కథనాలపై తెలంగాణ దేవాదాయశాఖ స్పందించింది. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానం ఈవో మారుతిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఈవోను కరీంనగర్ జిల్లా మానుకొండూర్ గుట్టదుద్దనపల్లి శ్రీఆంజనేయస్వామి ఆలయానికి దేవాదాయ శాఖ అధికారులు బదిలీ చేశారు. మారుతి స్థానంలో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయానికి గతంలో ఈవోగా పనిచేసి కొడవటంచ లక్ష్మీనరసింహ దేవస్థానానికి బదిలీ అయిన గ్రేడ్ 1 అధికారి మహేశ్‌కు మళ్లీ బాధ్యతలు అప్పగించారు. అలాగే షూటింగ్ సమయంలో విధుల్లో ఉన్న అర్చకుడు రామకృష్ణకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 20న అనుమతి లేకుండా ముక్తేశ్వర ఆలయ గర్భగుడిలో సింగర్ మధుప్రియ ప్రైవేటు ఆల్బమ్ షూటింగ్ చేశారు. దీనిపై తీవ్ర వివాదం చెలరేగింది. సాధారణంగా కాళేశ్వర ఆలయంలో ఫొటోలు, వీడియోలు తీయడానికి అనుమతి ఉండదు. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండా మధుప్రియ పాటలు చిత్రీకరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ వివాదంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి.

## కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు

**మే 15 నుంచి 26 వరకు.. ఏర్పాట్ల కోసం నిధులు మంజూరు**

ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా పుష్కరాలు

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, మహా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతి నది పుష్కరాలు కొనసాగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల కోసం మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ రూ. 25 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతోపాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించబోతుందన్న విషయాన్ని మంత్రి సురేఖ గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## పథకాల పండుగ

# పల్లెల్లో ధూంధాం

### తొలిరోజు 6,87,677 మంది లబ్ధిదారులు


రైతు భరోసా షురూ.. పల్లెల్లో సంతోషాల ఆరంభం..

రైతులతో పాటు కూలీలు, గూడు లేని పేదలకు లబ్ధి

రైతులు, కూలీల ఖాతాలకు రూ.579 కోట్లు విడుదల

పదేండ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులకు మోక్షం

పథకాల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా




**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. తొలిరోజు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే పెద్దసంఖ్యలో ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. కాగా పథకాల అమలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికపుడు మంత్రులు, అధికారుల ద్వారా ఆరాతీశారు.

**ఎకరాకు రూ.6వేల చొప్పున**

మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి.

**భూమిలేని కుటుంబాలకు**

తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది.

**రేషన్ కార్డులతో కొత్త శకం**

గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది.

**72వేల మందికి ఇళ్ళ మంజూరీ పత్రాలు**

గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

**కూలీల ఖాతాల్లోకి నిధులు**

ఉపాధి హామీ కూలీల ఖాతాల్లోకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదలయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. 'చరిత్రలో ప్రప్రథమం..దేశానికే ఆదర్శం. ఏ ఆస్థి లేని కూలీలకు తెలంగాణ సర్కార్ భరోసాగా నిలిచింది. రెక్కల కష్టాన్నీ నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దన్నగా ప్రభుత్వం ఉంది.

## కేటీఆర్‌కు ఆవేశమెక్కువ.. ఆలోచన తక్కువ

ఒక్క గ్రామానికే కొత్త పథకాలను పరిమితం చేసినట్లుగా భ్రమ పడుతున్నారు

చింతమడక సీఎంలం కాదు.. ఇది ప్రజా ప్రభుత్వం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తాం: మండిపడ్డ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మహా :** పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కేటీఆర్ ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. కొత్త పథకాలను కేవలం ఒక్క గ్రామానికే పరిమితం చేసినట్లుగా కేటీఆర్ భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఏలా అని ప్రశ్నించారు. అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడి గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికి అందడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఆవేశమెక్కువ..ఆలోచన తక్కువ అని ఎద్దేవ చేసారు. బీఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ది కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజన కుటుంబాలకు ముడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు, మైనారిటీలకు మైనారిటి బంధు హామీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సీఎం కేవలం చింతమడకకే సీఎం అయినట్లు వ్యవహరించి ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. గత పదేండ్లలో పేదల గృహ నిర్మాణాన్ని విస్మరించి, కొత్త రేషన్ కార్డులను ఇవ్వని మీరు ఇప్పుడు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

## ఉచితంగా ఇంటి స్థలాలు

మార్గదర్శకాలు విడుదల.. కన్వేయన్స్ డీడ్ ఇస్తామంటూ ఉత్తర్వులు

రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలనే నిబంధన

**మహా:** ఏపీ కూటమి ప్రభుత్వం తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచితంగా ఇంటి స్థలం కేటాయించేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి వివిధ అర్హత నిబంధనలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందంటూ ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదేళ్ల కాలపరిమితితో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేసింది. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఎక్కడా ఇంటిస్థలం, సొంతిల్లు ఉండకూడదనే నిబంధనను అందులో ఉంది. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లోనూ లబ్ధిదారుగా ఉండకూడదని, అటువంటి వారికి ఇవ్వబోమని ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్

తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు

ఇంకా జైల్లో ఉండాల్సిన అవసరం లేదన్న కోర్టు

కేసు ట్రయల్‌కు పూర్తి స్థాయిలో సహకరించాలని తిరుపతన్నకు షరతు

**ఢిల్లీ, మహా :** రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుమారు ఏడాది కాలంగా నడుస్తున్న కేసు దర్యాప్తులో భాగంగా కీలక పాత్రదారులైన కొందరు మాజీ పోలీసు ఉన్నతాధికారులను విచారించి, అరెస్ట్ కూడా చేశారు. ఇన్ని రోజులు విచారణలు అరెస్టులు జరగ్గా మొట్టమొదటిసారిగా కీలక పాత్రధారిగా భావిస్తున్న వ్యక్తిని బెయిల్ మంజూరు కావటం గమనార్హం. ఈ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు సుప్రీం కోర్టు షరతులతో కూడా బెయిల్ సుప్రీంకోర్టు మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం 10 నెలలుగా పిటిషనర్ జైలులో ఉన్నారని వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని, ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం కనిపించడం లేదని అభిప్రాయపడింది. అయితే ట్రయల్‌కు మాత్రం తిరుపతన్న పూర్తిగా సహకరించాలని, జాప్యం చేయడానికి ప్రయత్నించవద్దని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేసినా, కేసులో ఆధారాలు చెరిపేసేందుకు ప్రయత్నాలు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం బెయిల్ రద్దుకు కోర్టును ఆశ్రయించవచ్చని సూచించింది. పాస్‌పోర్టు రద్దు సహా ఇతర బెయిల్ షరతులు అన్నింటినీ ట్రయల్ కోర్టు ఇస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు రాజకీయ నేతల ఆదేశాల మేరకు చాలా మంది ఫోన్లను ట్యాప్ చేశారని, అందులో హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఉన్నాయని మాజీ ఏఎస్పీ తిరుపతన్నపై ఆరోపణలున్నాయి. ఆధారాలు చెరిపేయడంలోనూ ఆయనదే కీలక పాత్ర అన్నది ప్రధాన ఆరోపణ కాగా, ఈ కేసులో తిరుపతన్ననే మొదట అరెస్టు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురిని గతేడాదిలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అడిషనల్ ఎస్పీ ప్రణీత్ రావ్, అడిషనల్ ఎస్పీ భుజంగ రావ్, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావ్ లను పోలీసులు అరెస్ట్ చేయగా.. దాదాపు 10 నెలలకు పైగా జైలులోనే ఉన్నారు. హైకోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ.. ఎలాంటి ఊరట లభించలేదు. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించగా తిరుపతన్నకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పునిచ్చింది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంచలనమే సృష్టించింది. రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లతో పాటు సామాన్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేసి వ్యక్తిగత సమాచారం సేకరించారని బెదిరింపులకు పాల్పడ్డారంటూ చాలా ఆరోపణలు వచ్చాయి. కాగా ఈ కేసుకి సంబంధించి కోర్టులో విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే.. ఈ కేసులో అరెస్టయిన మొదటి వ్యక్తి తిరుపతన్నే కాగా సాధారణ బెయిల్ పొందిన మొదటి వ్యక్తి కూడా ఆయనే కావటం గమనార్హం.

## ఓట్లు పెట్టి డ్రామాలు ఆడుతున్నారు

సీఎంది ఒక మాట.. డిప్యూటీ సీఎంది మరో మాట

కేసీఆర్ హయాంలో తెలంగాణ నెం.1గా ఉంది

సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగింది: మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, మహా:** కేసీఆర్ నాయకత్వంలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి జోడెద్దుళ్ల మాదిరిగా రాష్ట్రం ముందుకుపోయిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం, పరిశ్రమలు, పర్యావరణం, ఐటీ రంగంలో దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. విద్యా రంగంలో కేసీఆర్ ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చామన్నారు. వెయ్యికి పైగా గురుకులాలను స్థాపించినట్లు ఆయన పేర్కొన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఒట్లు పెట్టి డ్రామాలు ఆడుతున్నారన్నారు. అనంతరం రేషన్ కార్డుల విషయమై ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మాటలు వింటుంటే నవ్వాలో ఏడ్వాలో తెలుస్తలేదన్నారు. 'రేషన్ కార్డులు జారీ చేయడం చారిత్రాత్మక కార్యక్రమం అని సీఎం మాట్లాడుతున్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఒక్క రేషన్ కార్డు కూడా బీఆర్ఎస్ ఇవ్వలేదని చెబుతున్నారు. 2021 జులైలో రేషన్ కార్డులు ఇస్తూ తన సొంత నియోజకవర్గం మధిరలో భట్టి విక్రమార్క ఫొటోలు దిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6 లక్షల 50 వేలు రేషన్ కార్డులు ఇచ్చాం. మీ సేవల దరఖాస్తు పెట్టుకుంటే రేషన్ కార్డులు ఇచ్చాం. కానీ రేవంత్ లాగా ప్రభుత్వ పైసలతో ఆర్భాటాలు చేసి సన్నాయి నొక్కులు నొక్కలేదు' అంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ రాష్ట్ర రథసారధి ఈటల

(మొదటిపేజీ తరువాయి)



కలిసి వచ్చిన రాజకీయ అనుభవం

ఇదే సమాచారాన్ని ఢిల్లీ పెద్దలకూ అందించారు. ప్రస్తుతం ప్రెసిడెంట్ పదవి కోసం పోటీ పడుతున్న వారితో పోలిస్తే ఈటల బెటర్ అని కాషాయ పెద్దలు ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. అధ్యక్షుడు కావడానికి ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ అవసరం లేదంటూ తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫర్మ్ అయింది తాజాగా సోమవారం జరిగిన పార్టీ నేతల భేటీ జరిగింది. ఈ భేటీకి బీజేపీ సీనియర్ నేతలతో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్టీ పార్లమెంట్ బోర్డు సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, పార్టీ జాతీయ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ తదితరులు హాజరయ్యారు. ఈ భేటీలో పార్టీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలన్న అంశంతో పాటు త్వరలోనే జరుగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాలలో విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. తెలంగాణ కాషాయ రథసారథిగా మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఎంపిక దాదాపు ఖరారు చేశారు. ఈ నెలాఖరులోపే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. పార్టీ సంస్థాగత ఎన్నికలు దాదాపు పూర్తవుతున్న క్రమంలో కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవి ఖరారుపై జాతీయ పార్టీ దృష్టి సారించింది. పార్టీకి సంస్థాగత విధానాలలో భాగంగా రాష్ట్రంలో 38 జిల్లాలు ఉన్నాయి. వీటిల్లో దాదాపు 25 జిల్లాల అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చింది. ఈ జాబితాను విడుదల చేసిన అనంతరం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికపై ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి.

సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో ఉన్న ఈటల రాజేందర్ అందరి మన్ననలను పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యంలో తనదైన శైలిలో పని చేసిన ఈటల అనతి కాలంలోనే అప్పటి ఉద్యమ నేత కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మారారు. ఉద్యమ సమయంలో ఈటల అన్ని రాజకీయ పార్టీల నేతలను కలుపుకుని పోయేందుకు వ్యూహాలను రచించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈటల ఆర్థిక మంత్రిగా పని చేశారు. అనంతరం జరిగిన రాజకీయ కారణాలతో కేసీఆర్ తో విభేదించడం, తర్వాత పార్టీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరడం, తిరిగి హుజురాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఈటల క్రెడిబిలిటీ మరింత పెరిగింది. కేసీఆర్ కుట్రకు ఈటల బలయ్యారన్న భావన ప్రజల్లో బలంగా నెలకొనడంతో ఆయనకు అన్ని వర్గాల నుంచి సానుభూతి లభించింది. సుదీర్ఘకాలం రాజకీయాలలో ఉండయం దాదాపు ఎనిమిది పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేయడం కూడా బీజేపీ అధ్యక్ష పదవి దక్కడంలో కీలక పాత్ర పోషించింది.

## లోకల్ కాదు నేషనల్

అలకనంద కిడ్నీ రాకెట్ కేసులో సంచలన విషయాలు

**హైదరాబాద్, మహా :** సంచలనం సృష్టించిన అలకనంద కిడ్నీ మార్పిడి కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. మొదట లోకల్‌గా జరుగుతుందనుకున్న ఈ దందా దేశవ్యాప్తంగా నడుస్తున్నట్టు పోలీసులు విచారణలో వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌తో పాటు మిగతా రాష్ట్రాల్లోనూ చట్ట విరుద్ధంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేసి కోట్లల్లో వ్యాపారం జరిగినట్టు బయట పడింది. ఈ కేసులో ఇప్పటికే 9 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేయగా కీలక నిందితుడైన తమిళనాడుకు చెందిన డాక్టర్ రాజశేఖర్‌ను కూడా అరెస్ట్ చేశారు. చెన్నైలో అదుపులోకి తీసుకున్న పోలీసులు హైదరాబాద్‌కు తరలించారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మొదట కేవలం అలకనంద ఆస్పత్రిలోనే ఈ దందా నడిపిస్తున్నారనుకుంటే నగరంలోని నాలుగు ఆస్పత్రుల్లో గుట్టుగా కిడ్నీల దందా సాగిస్తున్నట్టు బయటపడింది. ఇంకాస్త లోతుగా విచారణ చేయగా హైదరాబాద్‌లోనే కాదు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. అనేక రాష్ట్రాల్లో దళారులు పరస్పరం సహకరించుకుంటూ కిడ్నీ మార్పిడి చికిత్సల పేరుతో కోట్లలో అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది.వైద్యారోగ్యశాఖ దృష్టిలో పడని కొన్ని చిన్న ఆస్పత్రులను కేంద్రంగా చేసుకుని ఈ కిడ్నీ రాకెట్ నడిపిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.

## ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి..?

- నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ..
- పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా?
- ఈటల బీజేపీ అధ్యక్ష పదవికి అనర్హుడా..?
- సంజయ్ వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ కౌంటర్

**మహా:** కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో తెలంగాణలో మరోసారి రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం పెద్ద ఎత్తున జరుగుతోంది. గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బండి సంజయ్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి..?. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మా అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా..? నక్సలైట్ భావజాలం అయితే అవార్డులు ఇవ్వరా? నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? మరి అలాంటప్పుడు లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల రాజేందర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్రంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. అంటే ఈటల కూడా బీజేపీ అధ్యక్ష పదవికి అనర్హుడా..?. ఈ విషయం బండి సంజయే స్వయంగా చెప్పాలి. బండి సంజయ్ వ్యాఖ్యలు గద్దర్‌ను అవమానిస్తున్నట్లుగా ఉన్నాయి. గతంలో ప్రగతి భవన్ ముందు గద్దర్‌ను నిలబెట్టి కేసీఆర్ అవమానిస్తే.. ఇప్పుడు పద్మా అవార్డుల విషయంలో బండి సంజయ్ అవమానిస్తున్నారు' అంటూ ఆది శ్రీనివాస్ సీరియస్ అయ్యారు.

## గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు సిగ్గు చేటు

- తెలంగాణ ప్రజలను కించపరిచినట్లే
- వివక్ష చూపిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం
- బండి సంజయ్‌కి తెలంగాణపై అవగాహన లేదు
- టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్



**మహా:** ప్రజా వాగ్గేయ కారుడు గద్దర్ పై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ డిమాండ్ చేశారు. నాంపల్లిలోని గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్షతను చూపిస్తూనే ఉంది. పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డుల విషయంలో కూడా తెలంగాణపై వివక్ష చూపించింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి తెలంగాణ రాష్ట చారిత్ర పైన అవగాహన లేదు. గోరెటి వెంకన్న, గద్దర్, అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర చరిత్రకు మూల స్తంభాలు. కాషాయం కండువా కప్పుకున్న వాళ్లకే పద్మ శ్రీ అవార్డులా..? కేంద్ర మంత్రిగా ఉండే అర్హత బండి సంజయ్ కి లేదు. పద్మ అవార్డులలో రాష్ట ప్రభుత్వ సిఫారాస్ ను అమలు చేయకపోవడం సిగ్గు చేటు. తెలంగాణ ప్రభుత్వంపై వివక్ష చూపిస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం. కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి. తెలంగాణ కవులు, కళాకారులను కించపరించినట్లే' అని చనగాని అన్నారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సంపాదకీయం | EDITORIAL | మంగళవారం, హైదరాబాద్ | 28-01-2025
ANN తెలుగు

EDITORIAL సంపాదకీయం

# బనకచర్లపై మానసిక యుద్ధతంత్రం!





- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

'మానసిక యుద్ధం' లో ప్రాపగాండా అత్యంత కీలకం.కృష్ణా,గోదావరి జలాల పంపకం తగవులోనూ అధికార కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీల మధ్య ప్రాపగాండా యుద్ధం నడుస్తోంది.బనకచర్ల ప్రాజెక్టు వ్యవహారం ఇంకా ఏపీ కాగితాలపైనే ఉన్నది.ఈ లోగా బీఆర్ఎస్ రాజకీయాలు ప్రారంభించింది.''బనకచర్ల ప్రాజెక్టు నిర్మించి గోదావరి నీటిని తోడేసుకుంటున్నారు.కానీ రేవంత్ ప్రభుత్వం నోరెత్తడం లేదు''.అని ఇరిగేషన్ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. బనకచర్ల వలన తెలంగాణకు భారీ నష్టం జరిగిపోతుందన్న ప్రచారాన్న బీఆర్ఎస్ ఉధృతం చేస్తున్నది.దిగువ రాష్ట్రం ప్రాజెక్టులు కట్టుకుంటే ఎగువ రాష్ట్రం అభ్యంతరం చేయడానికి ఏముంటుంది ?కృష్ణా,గోదావరి నదుల్లో అత్యంత దిగువ రాష్ట్రం ఏపీ.ఆ రాష్ట్రం ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా ఎగువ ప్రాంతం నుంచి నీళ్లు రావాల్సిందే.

2020లో ఏపీ జీవో 203 రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 34 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతాం అని చెబితే నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఏమి మాట్లాడలేదన్న విమర్శలున్నవి.జగన్,కేసీఆర్ స్నేహితులు.2020లో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి గోదావరి, కృష్ణా నీటిని తీసుకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తే కేసీఆర్ వాటిని పట్టించుకోలేదు.తెలంగాణ రాక ముందు 44 వేల క్యూసెక్కులు తీసుకుపోతే, తెలంగాణ వచ్చిన తర్వాత పోతిరెడ్డిపాడు ద్వారా 92600 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోయారు. గతంలో కంటే మచ్చుమర్రి ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుపోయారు.శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా ప్రతీ రోజు 4.1టీఎంసీలు,తెలంగాణ రాకముందు డ్రా చేస్తే తెలంగాణ వచ్చిన తరువాత 9.6 టీఎంసీకి పెరిగింది.అపెక్స్ కౌన్సిల్ సమావేశం 2020 జూలై 30 న జరగలేదు.2020 ఆగస్టులో టెండర్లలో ఏపీకి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కేసీఆర్ ప్రభుత్వం వాయిదా వేయించినట్టు విమర్శలున్నాయి.

.

ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిబనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.గోదావరికృష్ణాపెన్నా అనుసంధాన పథకం కింద గోదావరి బేసిన్ నుంచి 200 టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.ప్రాజెక్టు అమలుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు టెండర్లు ఇవ్వకుండా తక్షణమే జోక్యం చేసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ రాశారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం,2014,ఇతర చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ అంటున్నారు . ఈ ప్రాజెక్టును ఆమోదించకుండా సెంట్రల్ వాటర్ కమిషన్,గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు మరియు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులను కూడా ఆయన డిమాండ్ చేశారు.1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం,పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి నిర్దిష్ట హక్కులు ఏర్పడ్డాయి.విభజన తరువాత, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ కలిపి 1486 టిఎంసిల నీటిని ఉపయోగించుకునేలా గోదావరి బేసిన్‌లో ప్రాజెక్టులను ప్లాన్ చేసి ప్రారంభించాయి.అయితే 968 టీఎంసీల హామీ వాటా ఆధారంగా తెలంగాణ ప్రాజెక్టులు ఇంకా అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి.

తెలంగాణలో సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందున తమకు ఎక్కువ వాటా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్. రెండు రాష్ట్ర ప్రభుత్వాలతో కృష్ణా రివర్ బోర్డు చర్చలు ఫలించనందున నీటి పంచాయతీ సుప్రీంకోర్టుకు చేరింది. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు,న్యాయవాదులతో చర్చించి కృష్ణానది జలవివాదం పైన దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా పోరాటం చేయాల్సిన అవసరాన్ని సీఎం సూచించారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకున్న ప్రతిపాదనను అంగీకరించడం లేదని రేవంత్ తెలిపారు.బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో అభ్యంతరం ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.అంతరాష్ట్ర నదీ జలాల చట్టం ప్రకారం నీటి కేటాయింపులపై ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి తలపడుతున్నారు.

గోదావరి నుంచి వేల టీఎంసీలు ప్రతి ఏటా సముద్రంలోకి పోతున్నాయి.కొన్ని వందల టీఎంసీలు మళ్లించుకుని రాయలసీమకు ఇవ్వాలన్నది చంద్రబాబు సంకల్పం.ప్రాజెక్టుల్లో స్టోర్ చేసుకున్న నీటిని మోటార్లతో తోడేసుకుని రాయలసీమకు పంపుతానమని ఏపీ సీఎం చెప్పలేదు.తెలంగాణకు నష్టం జరుగుతోందన్న ప్రచారంతో కాంగ్రెస్ ను ఇరుకున పెట్టడానికి బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది.

దిగువ రాష్ట్రం ప్రాజెక్టులు కట్టుకుంటే ఎగువ రాష్ట్రం అభ్యంతరం చేయడానికి ఏముంటుంది ? కృష్ణా,గోదావరి నదుల్లో అత్యంత దిగువ రాష్ట్రం ఏపీ. ఆ రాష్ట్రం ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా ఎగువ ప్రాంతం నుంచి నీళ్లు రావాల్సిందే.

2020లో ఏపీ జీవో 203 రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 34 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతాం అని చెబితే నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఏమి మాట్లాడలేదన్న విమర్శలున్నవి. జగన్,కేసీఆర్ స్నేహితులు.2020లో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి గోదావరి, కృష్ణా నీటిని తీసుకు వెళ్లాలని ప్రయత్నాలు చేస్తే కేసీఆర్ వాటిని పట్టించుకోలేదు.

గోదావరి-కృష్ణా-పెన్నా అనుసంధాన పథకం కింద గోదావరి బేసిన్ నుంచి 200 టీఎంసీల నీటిని తరలించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

అయితే బీఆర్ఎస్ హయాంలో కృష్ణా నీటిలో మోసం ,దగా జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.కేసీఆర్ విఫలమైన కారణంగా తెలంగాణ వచ్చాక పోతిరెడ్డి పాడు నుంచి ఎక్కువ నీటిని తీసుకెళ్లారని ఆయన అన్నారు.''మాజీ మంత్రి హరీష్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కేసీఆర్,హరీష్ రావు అసమర్థత కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది.కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ హయాంలో నష్టం జరిగింది.కాళేశ్వరం కూలితే కనీసం తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదు.హరీష్‌రావు చిల్లర రాజకీయాలు చేస్తున్నాడు'' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

> గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పుకున్న ప్రతిపాదనను అంగీకరించడం లేదని రేవంత్ తెలిపారు.బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.అంతరాష్ట్ర నదీ జలాల చట్టం ప్రకారం నీటి కేటాయింపులపై ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి తలపడుతున్నారు.

''గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు.నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి.బనకచర్లకు నిధుల కోసం కేంద్రానికి చంద్రబాబు లేఖలు రాశారు.కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని తామే సాధించినట్టు కేసీఆర్ పార్టీ క్లెయిమ్ చేస్తోంది.సెక్షన్ 3పై సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? అని హరీశ్ రావు అంటున్నారు.

కానీ గోదావరినదిపై ఏపీ నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది.గోదావరిబనకచర్ల లింకు పథకానికి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేవలం కేంద్రానికి ప్రతిపాదన మాత్రమే సమర్పించారు. . కానీ ''ఇప్పటికే 200 టీఎంసీల నీటిని తరలించామని హరీశ్‌రావు బూటకపు ప్రకటనలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారు. బనకచర్ల నిర్మాణానికి అభ్యంతరం తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు రాసాం.బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంతో ఇబ్బందులు ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా లేఖ రాశాం. కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణకు ఇవ్వాలని 2015లోనే మేము కోరాం.299 టీఎంసీలు సరిపోతాయని బీఆర్ఎస్ నేతలు ఒప్పుకున్నారు.బీఆర్ఎస్ నేతలు తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల్లో నష్టం జరిగేలా చేశారు.పదేళ్ల పాటు బీఆర్ఎస్ చేసిన పొరపాట్లను ఒక్కొక్కటిగా సరిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నాం.బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల విషయంలో తెలంగాణకు ఆ నష్టాన్ని పూడ్చే ప్రయత్నం చేస్తున్నాం''.అని ఇరిగేషన్ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

.

తెలుగు రాష్ట్రాల కృష్ణా నది నీటి పంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను 'ట్రిబ్యునల్ 2'కు మోడీ ప్రభుత్వం అప్పగించింది.ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర,కర్నాటక,ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల విభేదాలు ఏర్పడ్డాయి.రాష్ట్రాలమధ్య నీటి పంపకంకోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. దీనికి ఆర్ఎస్ బచావత్ అధ్యక్షుడు.డి.ఎం.బండారి,డిఎం.సేన్ సభ్యులుగా ఉన్నారు.

ఇదే బచావత్ ట్రిబ్యునల్.కృష్ణా నదీ నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి,దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది.కేంద్ర ప్రభుత్వం 1976లో దాన్ని ప్రకటించింది.అదనంగా వచ్చే నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టిఎంసిల అంచనా వేసి,అందులో 25% మహారాష్ట్రకు,50% కర్ణాటకకు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25% పేర్కొంది.1976 నాటికి తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు.బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియటంతో అది ఉండగానే జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షుడుగా,జస్టిస్ ఎస్‌పి శ్రీవాస్తవ,జస్టిస్ డికె సేథ్ సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటయ్యింది.దీని పేరు కృష్ణా జలాల ట్రిబ్యునల్ 2. ఈ ట్రిబ్యునల్ 2007 జులైలో పని ప్రారంభించింది.మూడు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత మొదటి ట్రిబ్యునల్ కేటాయింపులను కొనసాగిస్తూనే 75% 65% మధ్య ఉన్న 448 టిఎంసిల్లో మహారాష్ట్రకు 81 టిఎంసిల, కర్ణాటకకు 177 టిఎంసిలు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 190 టిఎంసిలను కేటాయిస్తూ 2010లో తీర్పును వెలువరించింది.ఫలితంగా ఆంధ్రప్రదేశ్ కు 1001, కర్ణాటకకు 911,మహారాష్ట్రకు 666 టిఎంసిలను కేటాయించారు.2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాల సమస్య మళ్ళీ తెరపైకి వచ్చింది.

> ఏపీలో గోదావరి-బనకచెర్ల అనుసంధానం ప్రాజెక్టుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచే అభ్యంతరం చెబుతున్నారు.ఐఐటీ-హెచ్ నిపుణుల సహాయంతో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం చేయాలని కూడా ఆయన ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం ఆలయానికి వచ్చే ముప్పును కూడా ఈ స్టడీలో చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు.

> నరేంద్ర మోడీ అధ్యక్షతన 20-23 అక్టోబర్ 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్ -2 కు అప్పగించటం జరిగింది.విభజన చట్టంలోని సెక్షన్ 5(1) (నియమిత తేదీ నుంచి 10 సంవత్సరాలకు మించని కాలానికి నిర్ణయం) కింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణా జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌కు విభజన సెక్షన్‌లోని 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది.ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల సేకరించడంతో పాటు,అంతర్ రాష్ట్ర నదీ జలాల చట్టం 1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది.

రాయలసీమ ప్రాంతానికి నీరు అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రకటించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం విస్తరణ,సంగమేశ్వర,హంద్రీనీవా పథకాల పూర్తికి నిర్ణయించారు.తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్ట్, పాలమూరు రంగారెడ్డి,భక్త రామదాసు,మిషన్ భగీరథ,నెట్టింపాడు ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది.కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని రెండు రాష్ట్రాలు ఇదివరకే పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి నీటి పంపకం చేయాలని,పాత పంపకాలను పక్కన పెట్టి 50:50% నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉన్నది.కానీ మోడీ ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా రెండు రాష్ట్రాలు జుట్లు పట్టుకొని కొట్లాడుకునేలా ప్రవర్థిస్తున్నది.

నరేంద్ర మోడీ అధ్యక్షతన 2023 అక్టోబర్ 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్ 2 కు అప్పగించటం జరిగింది.విభజన చట్టంలోని సెక్షన్ 5(1) (నియమిత తేదీ నుంచి 10 సంవత్సరాలకు మించని కాలానికి నిర్ణయం) కింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణా జలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్‌కు విభజన సెక్షన్‌లోని 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది.ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల సేకరించడంతో పాటు,అంతర్ రాష్ట్ర నదీ జలాల చట్టం 1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది.

కృష్ణా జలాల పంపకం కోసం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అందుకు నిరాకరించింది.

ఏపీలో గోదావరిబనకచెర్ల అనుసంధానం ప్రాజెక్టుపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచే అభ్యంతరం చెబుతున్నారు.ఐఐటీ హెచ్ నిపుణుల సహాయంతో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంపై అధ్యయనం చేయాలని కూడా ఆయన ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం ఆలయానికి వచ్చే ముప్పును కూడా ఈ స్టడీలో చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు.భద్రాచలం వద్ద గోదావరి నదికి 27 లక్షల క్యూసెక్కుల వరద నమోదవడంతో 2022 జూలై వరదలో ఆలయ ప్రాంగణం చాలా వరకు నీట మునిగిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కాగా గోదావరిబనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టును,మిగులు జలాల ఆధారంగా,ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళిక.

కేసీఆర్ హయంలో ఏపీపై నదీజలాల పోరాటంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైనట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇరిగేషన్ రంగాన్ని దెబ్బ తీస్తున్నట్టు బిఆర్ఎస్ నాయకులు భారీ 'ప్రాపగాండా'కు శ్రీకారం చుట్టారు.

> గోదావరి-బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టును,మిగులు జలాల ఆధారంగా,ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళిక. కేసీఆర్ హయంలో ఏపీపై నదీజలాల పోరాటంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైనట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇరిగేషన్ రంగాన్ని దెబ్బ తీస్తున్నట్టు బిఆర్ఎస్ నాయకులు భారీ 'ప్రాపగాండా'కు శ్రీకారం చుట్టారు.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# గూడ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

## మంత్రి సీతక్కకు , కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**ఆదిలాబాద్ మహా :** బేల మండలం గూడ గ్రామ బ్రిడ్జి నిర్మాణానికి 3 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల బేల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . గతంలో ఉన్న ప్రభుత్వం గూడ గ్రామం నుండి బేల మండల కేంద్రం వరకు పంచాయతీ రాజ్ కింద రోడ్డు మంజూరు చేసి బ్రిడ్జిని మాత్రం వదిలేశారు. దీంతో బ్రిడ్జి నిర్మాణం లేక ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడేవారు. వర్షాకాలంలో నది పరివాహక గ్రామాలైన కంగార్‌పూర్, గూడ గ్రామస్తులు బేల మండలానికి వెళ్లాలంటే మనియర్‌పూర్, దహెగావ్ మీదుగా 8 కిలోమీటర్ల మేర తిరిగి వెళ్లాల్సి రావడంతో దూరభారమై చాలా ఇబ్బందులు పడేవారు. గత ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా నిలిపివేసిన బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, ఇందుకు కృషిచేసిన ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, మంత్రి సీతక్కకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయితే బేల మండల కేంద్రానికి వెళ్లాలంటే చాలావరకు దూరభారం తగ్గుతుందని అంటున్నారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టి పూర్తిచేయాలని కోరుతున్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే





**హనుమకొండ, మహా:** ఆదివారం జరిగిన మామునూరు వద్ద జరిగిన భయంకర రోడ్డు ప్రమాదాన్ని మరువక ముందే మరో ఘటన చోటు చేసుకుంది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామ సమీపంలో కూలీలతో వెళుతున్న ట్రాలీ ఆటో, ఆర్టీసీ బస్సు ఢీకొంది. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా ట్రాలీ ఆటోలో వెళుతున్న 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

**వివరాల్లోకెళ్తే..**

క్షతగాత్రులంతా హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండలం మునిపల్లె గ్రామ వాసులుగా గుర్తించారు. సోమవారం సాయంత్రం కిట్స్ కాలేజీ అంబాల దగ్గర ఆర్టీసీ బస్సు మరియు టాటా ఏసీ ఢీకొని 12 మంది పిల్లలు, పెద్దలు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఎంజిఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితులతో పాటు చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి అందుబాటులో ఉన్న ఆర్ ఎం వో వైద్యులతో మాట్లాడి అత్యవసరంగా ఒక వ్యక్తి కి ఆపరేషన్ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని తక్షణమే మంచి ఆదునిక నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. అంతే కాకుండా గాయపడిన వారందరు పేద కుటుంబానికి చెందిన వారు తక్షణమే ప్రభుత్వం కూడా తగిన విధంగా చర్యలు తీసుకోని బాధితులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని అని నరేందర్ పేర్కొన్నారు.

# హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

## యువకుడి అదృశ్యం?.. రోజంతా గాలింపు





**హైదరాబాద్, మహా :** హుస్సేన్‌సాగర్‌లో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత నాగారం వాసి అజయ్ అదృశ్యమయ్యాడు. ఈ మేరకు సోమవారం ఉదయం హుస్సేన్ సాగర్ వద్దకు కుటుంబ సభ్యులు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు. అజయ్‌తో పాటు వెళ్లిన స్నేహితులు సరక్షితంగా ఇంటికి వచ్చారని తెలిపారు. దీంతో పోలీసులు అజయ్ కోసం రెండు రెస్క్యూ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. హుస్సేన్‌సాగర్‌లో ఆదివారం భరతమాతకు మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. దీన్ని తిలకించేందుకు అజయ్ తన స్నేహితులతో వచ్చాడు. ఒక్కసారిగా బాణాసంచా పేలుస్తుండగా మంటలు అంటుకొని రెండు బోట్లు దగ్ధమయ్యాయి. అప్పటి నుంచి అజయ్ కనిపించడం లేదు.

**గాయపడిన ఐదుగురు వ్యక్తులు**

హుస్సేన్‌సాగర్‌లో జరిగిన ఘటనలో ఐదుగురు నీటిలోకి దూకి తమ ప్రాణాలను రక్షించుకున్నారు. వీరిలో బాణా సంచా కాలుస్తున్న గణపతి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గణపతి శరీరం 100 శాతం కాలిన గాయాలై స్పృహ తప్పిపోవడంతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. చింతలకృష్ణ, సాయిచంద్‌కు స్వల్పంగా కాలిన గాయాలు కాగా, సీతాఫల్‌మండికి చెందిన సునీల్, ప్రణీత్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఘటనలో బాణాసంచా ఉన్న పడవతో పాటు దానితో పాటు ఉన్న మరో పడవ పూర్తిగా కాలిపోయాయి. రెండు అగ్నిమాపక శకటాలతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

**ఘటనపై ఆరా**

బోట్లు నీటిలో కొద్దిదూరం ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది అప్పటికప్పుడు ప్రత్యేకంగా తెప్పించిన రెండు బోట్లతో మంటలు ఆర్పే యత్నం చేశాయి. మంటలు ఆర్పడానికి దాదాపు రెండున్నర గంటలకు పైగా శ్రమించాల్సి వచ్చింది. అయితే ప్రమాదం జరగడానికి కొద్ది సేపు ముందే కిషన్‌రెడ్డి, గవర్నర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ భారీ అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రకృతి సంపదను కాపాడండి

## అనుమతి లేకుండా చెట్లు కొట్టివేసినందుకు జరిమానా



**వరంగల్, మహా:** బల్దియా కు చెందిన ఉద్యాన వన శాఖ (హార్టికల్చర్)అధికారుల అనుమతి లేకుండా హన్మకొండ పరిధి 30వ డివిజన్ బాల సముద్రం సైకిల్ పార్క్ యందు తబూబియా రోసియా చెట్టును కొట్టివేసినందుకు గాను కమిషనర్ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు హార్టికల్చర్ అధికారి రమేష్ తెలిపారు.ఈ సందర్భగా హెచ్ ఓ మాట్లాడుతూ బల్దియా పరిధి లో చెట్లను నరకాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరని ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను కొట్టివేస్తే (నరికివేయడం చేస్తే) పెనాల్టీ విధించడం జరుగుతుందని నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్లు అశ్విని ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా ప్రతిమ సింగ్





ఇబ్రహీంపట్నం, జనవరి 27 మహా: ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగినది. రంగారెడ్డి జిల్లాలో 12 మున్సిపాలిటీలకు, మూడు కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగినది. ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్ పేట్, షాద్ నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీలకు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లకు జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక అధికారిని ప్రతిమా సింగను కలిసిన ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్ పేట్, షాద్ నగర్, తుర్కయంజాల్ మున్సిపాలిటీల, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు ఆమెకు పుష్పగుచ్ఛాని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.


### భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# నాగోబా జాతర శుభాకాంక్షలు

**మహా:** దేశంలోనే రెండో అతి పెద్ద గిరిజన జాతరైన నాగోబా జాతర సందర్భంగా భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మెస్రం వంశస్థుల ఆధ్వర్యంలో జరిగే నాగోబా జాతరను అయిదు రోజుల పాటు వేడుకగా సాగుతుందని, భక్తులు నాగోబాను దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అధికారికంగా నిర్వహిస్తున్న జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# పదోన్నతి అర్హత పరీక్షను

## పరిశీలించిన సీపీ



**హనుమకొండ, మహా:** వరంగల్ కమిషనరేట్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళ్లకు ఏ.ఎస్. ఐగా పదోన్నతికై మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అర్హత పరీక్షను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. భద్రాద్రి, కాళేశ్వరం జోన్ల పరిధిలో వివిధ పోలీస్ స్టేషనలలో విధులు నిర్వహిస్తున్న 108 సివిల్ హెడ్ కానిస్టేబుల్లకు అందజేసే ఏ. ఎస్. ఐ పదోన్నతికై సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో అర్హత పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరీక్షలో అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్ కు ఖాళీలను ఏ. ఎస్ ఐ గా పదోన్నతి కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణార్థుల సౌకర్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ భోధన బోర్డులను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ పటాలం కామాండెంట్ రాంప్రకాష్, అదనపు డీసీపీ రవి, వైస్ ప్రిన్సిపాల్ రమణబాబు, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,కిషన్ పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే అవార్డులు ఇవ్వాలా..?

- బండి సంజయ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్
- బీజేపీ అవునన్నా కాదన్నా గద్దర్ పేరు చిరస్మరణీయం

**హైదరాబాద్, మహా :** ప్రజా యుద్ధనౌక గద్దర్ కు పద్మ అవార్డు ఎలా ఇస్తామనుకున్నారంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి భండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఉందా ? అని ప్రశ్నించారు. నాడు ప్రజా యుద్ధ నౌక గదదర్ ను ఆలింగన చేసుకున్నప్పుడు బండి సంజయ్ కు భావజాలం గుర్తుకు రాలేదా అని నిలదీశారు. బీజేపీ భావజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇస్తామంటూ కేంద్ర హోమ్ సహాయ మంత్రి చేసిన వ్యాఖ్యలు చాలా అభ్యంతరకరం. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను సమాజం ఖండించాలన్నారు. మోడీకి రాజ్యాంగ సూత్రాల మీద అవగాహన ఉంటే బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి. బీజేపీ నేతలు ఒప్పుకున్న ఒప్పుకోకపోయినా ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరు చిరస్మరణీయమన్నారు. కరసేవకుల మీద కాల్పులు చేయించిన నేతలకు అవార్డులు ఇచ్చినపుడు భావజాలం సోయి ఎటుపోయిందన్నారు. లెఫ్టిస్ట్ భావజాలం ఉన్న వ్యక్తులు బీజేపీ లో లేరా? అని ప్రశ్నించారు. నక్సలిజం నా ఎజెండా అని చెప్పిన ఈటెల రాజేందర్ ను పార్టీలో చేర్చుకొని ఎలా ఎంపీ పదవి ఇచ్చినపుడు ఏమైంది మీ విధానం అని అడిగారు. నక్సలైట్లు దేశ భక్తులు అన్న ఎన్టీఆర్ తో బీజేపీ పొత్తు పెట్టుకోలేదా అని నిలదీశారు. 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎంతమంది బీజేపీ భావజాలం ఉన్న వారు పార్టీ టికెట్ పై పోటీ చేశారో సంజయ్ చెప్పాలన్నారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షుల్లో ఎంతమంది మీ భావజాలం నుంచి వచ్చిన వ్యక్తులు ఉన్నారన్నారు. బీజేపీ నేతలు సిద్ధాంతాలకు, భావజాలానికి ఎప్పుడో తిలోదకాలు ఇచ్చేశారని, బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవికి ఎక్కువ కార్పొరేటర్ పదవికి తక్కువ అని ఎద్దేవా చేశారు. త్వరలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడు రాబోతున్నాడని, పార్టీలో తన ప్రాధాన్యత తగ్గిపోతుందని సంజయ్ ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నాడు.

# విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం చూపండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా:** ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1.ఇంజనీరింగ్....22, 2.హెల్త్ & సానిటేషన్.....13, 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...04, 4.టౌన్ ప్లానింగ్....42, 5.మంచినీటి సరఫరా.......04.. మొత్తం: 85 గా అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ బయాలజిస్ట్ మాధవ రెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు కృష్ణ రెడ్డి ప్రసన్న రాణి పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వయోపరిమితి పెంపుదల ఆలోచనను విరమించుకోవాలి

- నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా
- కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరిస్తే ఉద్యమిస్తాం
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




**మేడిపల్లి, జనవరి 27, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని పెంచే ప్రతిపాదనకు ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర డిమాండ్ చేశారు. హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల వయోపరిమితి వయస్సు పెంచాలనే ప్రతిపాదన వల్ల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతందని వారు అన్నారు. గతంలో 58 సంవత్సరాలుగా ఉన్న రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచారని, ఉద్యోగుల పదవి విరమణ వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ వయస్సు పెంచాలనే ప్రతిపాదన సరికాదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన ధ్యేయమని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరో వైపు నిరుద్యోగులను మోసం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రిటైర్మెంట్ అయిన ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు వేసి రిక్రూట్మెంట్ చేపట్టాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి,పూర్తి స్థాయిలో భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఉద్యోగాల కల్పన చేయకుండా పాలకులు యువత శక్తి సామర్థ్యాలను నీరుగారుస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ ఉద్యోగ వయోపరిమితి వయస్సును పెంచాలనే కుట్ర చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, మజీద్, కళ్యాణ్, అనీల్, అరుణ్ పాల్గొన్నారు.

# మమ్మల్ని కించపరిస్తే ఊరుకోం

## మాల సంక్షేమ సంఘ నాయకులు




**ఆదిలాబాద్ మహా :** తెలంగాణ మేధావులుగా చలామణి అవుతున్న తెలంగాణ విఠల్, పృథ్వీరాజ్‌కు మాలలను విమర్శించే నైతిక హక్కులేదని, వారు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాల సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ విఠల్, పృధ్వీరాజ్‌లు మాలలను కించపరిచేలా, ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడడం బాధాకరమన్నారు. మాలలు సామాజిక తెలంగాణ ద్రోహులు, స్మగ్లర్లు అంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ను క్షుణ్ణంగా చదవాలని హితవు పలికారు. అధ్యయనం చేయకుండా..పరిశీలించకుండా లేనిపోని ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మున్సిపాలిటీ



**ఇబ్రహీంపట్నం, జనవరి 27 మహా:** మున్సిపాలిటీలో ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ సీసీ రోడ్ల పనులను చేపడుతున్నారు. అడిగే నాధుడు లేడు పర్యవేక్షించే అధికారులు లేరు, అధికారుల లోపంతో నిర్లక్ష్యానికి నిలువుటదంగా మారిన బృందావన్ కాలనీలోని సిసి రోడ్డు పనులు. జనావాసం ఉన్న చోట కాకుండా అవసరం లేని చోట సీసీ రోడ్డు పనులు చేపట్టడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతను విస్మరించి.. మాజీ కౌన్సిలర్ అండదండలు, అధికారుల నిర్లక్ష్యంతో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిధులు ఖర్చు చేసి నాసిరకం పనులతో మమ అనిపిస్తున్నారని విమర్శలున్నాయి. బృందావన్ కాలనీలో అధికారులు, మాజీ కౌన్సిలర్ కమిషన్లకు ఆశపడి ప్రజలకు అవసరమైన చోట కాకుండా, జనావాసం లేని ప్రాంతంలో రోడ్లు వేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారులు, చూసి చూడనట్లు వ్యవహరించడంతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాకుండా వేసే రోడ్డులో నాణ్యతగా వేస్తున్నారా అంటే అది లేదు. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసిరకం రోడ్లు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దీనిని ఆపాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు, తమకు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

# తెలంగాణ నీటి వాటాలను కాపాడాలి

- బనకచర్లతో తెలంగాణకు నష్టం..
- రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం చొరవ చూపాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి హరీశ్ లేఖ

**మహా:** గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు ఆయన హరీశ్ రావు లేఖ రాశారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోంది. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణం చొరవ తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు హరించబడతాయి. విభజన చట్టం ప్రకారం గోదావరికృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం అనేది చట్టాలను ఉల్లంఘించడమే. గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయం. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు టీఏసీ అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోంది. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ఎన్‌ఓసీ జారీపై కేంద్రం జోక్యం అవసరం. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులపై కేంద్రం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రభుత్వం పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల ద్వారా సాగునీటి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. వరద జలాల వినియోగం కోసం కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు 1 టీఎంసీ నీరు ఎత్తిపోసే ప్రణాళికకు అనుమతులు ఇంకా లభించలేదు' అంటూ హరీశ్ రావు ఆ లేఖలో ప్రస్తావించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 38 దరఖాస్తులు
- నాలుగు పథకాల విజయవంతంగా అమలుకు అధికారుల కృషి ప్రశంసనీయం
- గ్రామసభల నిర్వహణలో ప్రజల సహకారం పై హర్షం వ్యక్తం





జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, మహా :** పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఐదేండ్ల ఆదర్శ పాలన

- ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు
- తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పాలక మండలి సభ్యులను సన్మానించిన కమిషనర్ త్రిలేశ్వర్ రావు



**మేడిపల్లి, మహా:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ గా భవిష్యత్ తరాలకు ఆదర్శ పాలన అందించామని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్ లను కమీషనర్ త్రిలేశ్వర్ రావు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కు ప్రత్యేక స్థానం ఉండేలా బాధ్యతలు స్వీకరించిన నాడు రాజ్యాంగంపై చేసిన ప్రమాణం మేరకు నిజాయతీగా.. అవినీతికి ఆస్కారం లేకుండా సభ్యులందరి సహకారంతో పాలన చేశామన్నారు. పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో నగర ప్రజలకు అండగా నిలిచి రెండు పర్యాయాలు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి భరోసా కల్పించామన్నారు. నగరంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచెత్తడంతో అనేక కాలానీలు నీట మునిగిన సందర్భంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్లకు ఎస్ఎన్డిపీ ద్వారా రూ.110 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వాతాపూర్ వరకు 4లైన్ల రోడ్డు విస్తరణ కోరకు హెచ్ ఎం డి ఏ ద్వారా



సుమారు రూ.26 కోట్ల నిధులను సమకూర్చుకొని నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. సుమారు రూ13.5 కోట్లతో పీర్జాదిగూడ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేయడం ద్వారా నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. నగరవాసుల దాహార్తిని తీర్చడం కొరకు గతంలోనిర్మించిన 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లకు అదనంగా సుమారు 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్లు, మంచి నీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా భవిష్యత్తో నీటి సమస్యకు పరిష్కారం లభించునుంది. పేద, మధ్యతరగతి మహిళలు, నిరుద్యోగ యువతీయువకుల కోసం సెట్విన్ సెంటర్ ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ పొంది మెరుగైన ఉద్యోగం, స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. రూ.7.5 కోట్లతో సమీకృత శాకాహార, మాంసాహార మార్కెట్, స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణం లో భాగంగా ఐటీసీ సహకారంతో వావ్ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.4.5 కోట్లతో సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ ను అభివృద్ధి చేసి తడి, పొడి, హానికారక చెత్తను వేరుచేసి సంపద సృష్టించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సమీకృత హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల వైకుంఠదామం అభివృద్ధిచేసి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపామన్నారు. పార్కుల అభివృద్ధి,సిసి రోడ్లు,భూగర్భ డ్రైనేజి, మంచి నీటి సరఫరా, వీధి దీపాలు, సిసి కెమెరాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, వీధికుక్కల నియంత్రణ కోసం అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ వంటి మెరుగైన మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఉత్తమ నగర పాలక సంస్థగా అవార్డులు దక్కించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్ తరాల పాలకులు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఐదేళ్లు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా.. సమన్వయంతో పాలన సాగించామన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్లోనూ.. ప్రజలకు సేవ చేసేందుకు సదా అందుబాటులో ఉంటామన్నారు.



# ఆదిలాబాద్‌లో అగ్ని ప్రమాదం

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ పట్టణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. కేసీబీ గార్డెన్ సమీపంలో రాంనగర్ కాలనీకి చెందిన సాయికిరణ్ ఇంట్లో సోమవారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు, పొగలు కమ్ముకోవడం తో ఇంట్లో ఉన్నవారు బయటకు పరుగులు తీశారు. వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించి స్థానికుల సహాయంతో మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సరైన సమయానికి ఘటనాస్థలికి చేరుకుని ప్రమాద తీవ్రత తగ్గేలా సూచనలు చేశారు. ఇంట్లో ఉన్న కూలర్, నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి.

# రిమ్స్‌లో హెల్ప్ డెస్క్



**ఆదిలాబాద్ మహా :** స్వచ్ఛంద సంస్థల సహకారంతో రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలందిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో రోగుల సహాయార్థం సోమవారం హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ హాజరై ఈ హెల్ప్ డెస్క్‌లను ప్రారంభించారు. జిల్లాలోని 12 స్వచ్ఛంద సంస్థలు ఉమ్మడిగా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశాయని, ఇది చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. వారి సహాయ సహకారాలతో ఆస్పత్రికి వచ్చే రోగులకు మరిన్ని మంచి సేవలందించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. సొసైటీ తరపున ప్రతిరోజూ ఇద్దరు వాలంటీలర్లు రిమ్స్‌లో అందుబాటులో ఉండి రోగులకు అవసరమైన సహకారం అందిస్తారన్నారు. ఏ విభాగంలో ఎవరుంటారు..ఎక్కడికి వెళ్లాలనే అంశాలపై అవగాహన కల్పించి రోగులకు సేవలందేలా చూస్తారన్నారు. ఇది మంచి పరిణామన్నారు. భవిష్యత్తుల్లోనూ స్వచ్ఛంద సంస్థల నుండి ఇలాంటి సహకారం ఉండాలని డైరెక్టర్ ఆకాంక్షించారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- స్కూల్ బస్ ఢీకొని బాలుడు మృతి
- బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు
- పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- బాధితులకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి

**పటాన్ చెరు, మహా :** గుమ్మడిదల మండల పరిధిలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని దోమడుగు గ్రామ శివారులో బీహార్ రాష్ట్రానికి చెందిన బజరంగ్ సింగ్, నిషాలా 7 ఏళ్ల కుమారుడు సంతోష్ కుమార్ ను ఎన్ఎస్ కేకే స్కూల్ బస్ ఢీ కొట్టింది. దీంతో ఆ బాలుడు ఘటన స్థలంలోనే తీవ్ర గాయాలతో మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని ఘటనకు సంబంధించిన వివరాలను ఆరాధిస్తున్నారు. కాగా ఎన్.ఎస్.కే.కే స్కూల్ బస్సు అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపిన కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో విద్యార్థులు ప్రయాణించే బస్సుకు ఇట్లాంటి డ్రైవర్‌ను నియమించడం పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద.. బోర్డు ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలి



**వరంగల్, మహా:** రానున్న ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రయోగ పరీక్షల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1496 మంది ప్రథమ సం, 3484 మంది ద్వితీయ సం. విద్యార్థులు మొత్తం 4980 మంది ప్రయోగపరీక్షకు హాజరు కానున్నారు. ఈ సారి ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుండి పర్యవేక్షించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, విద్యుత్, ఆర్టీసీ, విద్య, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలనిర్వహణ పకడ్బందీ గా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నందునవిద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి (ఇన్చార్జి) మాధవ రావ్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనేపరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి అందిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని సంబంధింత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 156 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖాస్తులు, డిఆర్డిఓ 15, జిడబ్ల్యూ ఎంసి 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు. ఎక్కువగా వారి కుటుంబ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సఖి అధికారికి ఎండార్స్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యదేవి సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# నాగోబా జాతరకు పటిష్ట బందోబస్తు విధుల్లో 600 మంది పోలీసు సిబ్బంది

- 100 సీసీటీవీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- ఆరు సెక్టర్లుగా విభజన, మూడు షిఫ్టుల్లో డ్యూటీలు
- పోలీసులతో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సమావేశం






**ఆదిలాబాద్ మహా :** దేశంలోనే రెండవ అతిపెద్ద గిరిజన ఉత్సవం నాగోబా జాతరకు పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధతతో ఉందని , జాతరకు సంబంధించి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. సోమవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాల్ లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గిరిజనులు మెశ్రం వంశీయులు వారి సాంప్రదాయాలు నడుము పండగను జాతరను నిర్వహిస్తారని వారి సాంప్రదాయాలను గౌరవిస్తూ నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ప్రజల పట్ల నిదానంగా సత్ప్రవర్తనతో వ్యవహరించాలని తెలిపారు. ఈ జాతర జనవరి 28న అర్ధరాత్రి గంగాభిషేకం, మహా పూజతో ప్రారంభమై ఫిబ్రవరి 4వ తారీకు వరకు నిర్వహించబడుతుందన్నారు. జాతర మొత్తాన్ని ఆరు సెక్టార్లుగా విభజించి బందోబస్తుని ఏర్పాటు చేసామన్నారు. తమకు కేటాయించిన స్థలాలలో మూడు షిఫ్టులలో సిబ్బంది ఎల్లవేళలా విధులను నిర్వర్తించాలని సూచించారు. జాతర మొత్తాన్ని ఒక డ్రోన్ కెమెరా, 100 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ల ద్వారా 24 గంటలు పర్యవేక్షణ నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధులను నిర్వర్తించే సమయంలో గుర్తింపు కార్డులను ధరించాలని సూచించారు. కేటాయించిన విధులను పర్యవేక్షించేందుకు మూడు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమైన, రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేసామని తెలిపారు. కేటాయించిన విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితిలోనైనా హెల్ప్ డెస్క్ లేదా రిసెప్షన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. జాతరలో ఎటువంటి మద్యానికి, మాంసాహారానికి అనుమతులు లేదని, ఎవరైనా మద్యం అమ్మడానికి చూస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పాయింట్ బుక్ లను అందచేసామన్నారు. జాతరలో విధులు నిర్వహించే కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల్, ఆదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బందికి కావలసిన కనీస అవసరాలతో కూడిన కిట్టును అందించారు. జాతర సమయంలో బైక్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్, షీ టీం, పార్కింగ్, ఎగ్జిబిషన్, బందోబస్తు, మఫ్టీ పార్టీలో, పోలీసులు విధులను నిర్వర్తిస్తుంటారని తెలిపారు. సిసిఎస్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసామని తెలిపారు. అత్యవసర సమయాలలో అగ్నిమాపక వాహనం ,ఆంబులెన్స్ వాహనాలు అన్ని ప్రదేశాలకు వచ్చే విధంగా సిబ్బంది రోడ్డుపై అప్రమత్తమై విధులు నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి, భోజన శాల ను ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ , డిఎస్పి లు సిహెచ్ నాగేందర్, పోతారం శ్రీనివాస్, ఉట్నూర్ సిఐ మొగిలి, నార్నూర్ సీఐ రహీం పాషా, సిసిఎస్ సీఐ చంద్రశేఖర్ ఎస్సై డి సునీల్, మనోహర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ కుమార్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**ఎల్బీనగర్, జనవరి 27, మహా:** సుప్రజ హాస్పిటల్స్ ఎండీ శిగ విజయ్ కుమార్ గౌడ్ సేవలను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగళూర్ పట్టణంలో శనివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి డా . శివప్ప , డా . సురేష్ గుప్తాలు విజయ్ కుమార్ గౌడ్ కి పట్టాని అందజేశారు. యాదాద్రి జిల్లా మూటకొండూర్ మండలం నాంచారిపేటకు చెందిన విజయ్ కుమార్ గౌడ్ ఉన్నత చదువులు చదివి చేసిన పలు సేవలు , పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్ధులకు ఆసరా , పేదలకు ఉచిత వైద్యం , గీత కార్మికులకు ఉచిత వైద్యం , కార్మికులకు రాయితీ వైద్యం తదితర అంశాలను విశ్వవిద్యాలయ బృందం 3 నెలల క్రితం హైదరాబాద్ కి వచ్చి పరిశీలించారు. ఈ నేపథ్యంలో విజయ్ కుమార్ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. పేదల కోసం విజయ్ కుమార్ గౌడ్ చేస్తున్న పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా. విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదని మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.

# దు:ఖంలో తోడుగా

## కంది మౌనా శ్రీనివాసరెడ్డి పరామర్శలు





**అమ్మన్యూస్ ఆదిలాబాద్:** కుటుంబ సభ్యులను కోల్పోయి ,ఆప్తులు దూరమై పుట్టెడు దుఃఖంలో ఉన్నవారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. జి.ఎస్ ఎస్టేట్ కాలనీలో నివాసముండే కోటోజీ పరబ్రహ్మ చారి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే కాలనీ ప్రెసిడెంట్ ప్రవేశ్ సనోత్ర సతీమణి జ్యోతి సనోత్ర కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, దేశెట్టి ప్రభావతి, సంగీత రెడ్డి, దేశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జీఎం ను కలిసిన ఎమ్మెల్యేలు, ఎంపీ



**హనుమకొండ, మహా:** కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు ,కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సికింద్రాబాద్ రైల్వే భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్, డిజిఎం ఉదయ్ నాథ్ కోట్ల ను మర్యాదపూర్వకంగా కలసిన వారిలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఉన్నారు.



# ఎనిమిది రోజుల పరుగులకు బ్రేక్..

జీవిత కాల గరిష్ఠం నుంచి దిగొచ్చిన బంగారం.. రూ.92 వేలకు వెండి..!



జాతీయ, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులతో ఎనిమిది రోజులుగా దూసుకెళ్తున్న బంగారం ధరలకు సోమవారం బ్రేక్ పడింది. అంతర్జాతీయ బలహీనతల నేపథ్యంలో సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 తగ్గి, రికార్డు గరిష్ఠం నుంచి దిగి వచ్చింది. 2025లో తొలిసారి సమావేశమై యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)లు వడ్డీరేట్లపై బుధవారం ప్రకటన చేయనున్నాయి. ఈసీబీ, యూఎస్ ఫెడ్ రిజర్వ్‌లను నిర్ణయాన్ని బట్టి గురువారం బంగారం రేట్లలో మార్పులు జరుగవచ్చు.

శుక్రవారం తులం బంగారం (99.9శాతం స్వచ్ఛత) ధర రూ.200 వృద్ధితో రూ.83,100 పలికి జీవిత కాల గరిష్టానికి చేరుకుంది. సోమవారం రూ.100 తగ్గడంతో పది గ్రాముల బంగారం ధర రూ.83,000 వద్ద స్థిర పడింది. సోమవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 తగ్గి రూ.82,600 లకు చేరుకుంది. శుక్రవారం రూ.82,700 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.2,000 పతనమై రూ.92,000 లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది.

మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.4 తగ్గి రూ.80,022 వద్ద ముగిసింది. శుక్రవారం రూ. 80,312లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమొడిటీ అండ్ కరెన్సీ వైస్‌ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది స్పందిస్తూ 'బంగారంపై ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపవచ్చు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయాన్ని బట్టి బంగారం ధరలు ఖరారవుతాయని' అన్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం తర్వాత తులం బంగారం ధర రూ. 79,000 - రూ.80,600 మధ్య తచ్చాడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.509 తగ్గి రూ.91,090 లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 4.40 డాలర్ల పతనంతో 2,802.20 డాలర్ల వద్ద స్థిర పడింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పతనమై 30.94 డాలర్ల వద్ద నిలిచింది.

## మహా కుంభమేళాకు వెళుతున్నారా..

### విమాన టికెట్ల ధరలతో తడిసిమోపెడు.. తగ్గింపుపై డీజీసీఏ ఫోకస్..!

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జోరుగా సాగుతోంది. సిద్ధులు, సన్యాసులు మొదలు వివిధ రంగాల ప్రముఖుల వరకూ ప్రతి ఒక్కరూ ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన టికెట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో కేంద్ర పౌర విమానయానశాఖ అప్రమత్తమైంది. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనేందుకు ముందుకు వస్తున్న ప్రయాణికుల నుంచి ఇబ్బడిముబ్బడిగా టికెట్ల ధరలు పెంచేసి ఎయిర్‌లైన్స్ సొమ్ము చేసుకుంటున్నాయి. ఫిబ్రవరి 26 వరకూ మహా కుంభమేళా జరుగనున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే విమాన సర్వీసులు కూడా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో విమానయాన సంస్థల ప్రతినిధులతో పౌర విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ గత వారం సమావేశమై అదనపు విమాన సర్వీసులు నడపాలని కోరింది. టికెట్ల ధరలు తగ్గించాలని అభ్యర్థించింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నేరుగా విమాన టికెట్ల ధరలను డీజీసీఏ నియంత్రించలేదు. ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 132 విమాన సర్వీసులతో నెలవారీగా 80 వేల మంది ప్రయాణికులను తరలిస్తున్నాయి. గతేడాది ఎనిమిది నగరాల నుంచి విమానాలు ప్రయాగ్‌రాజ్‌కు నడిస్తే, ప్రస్తుతం 17 నగరాల నుంచి నేరుగా ప్రయాగ్‌రాజ్‌కు వెళుతున్నాయి. ప్రత్యక్షంగా, కనెక్టింగ్ విమాన సర్వీసులు 26 నగరాలను అనుసంధానించాయి. శ్రీనగర్, విశాఖపట్నం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాగ్ రాజ్‌కు విమాన సర్వీసులు నడుస్తున్నాయి. వచ్చే నెలలో మహా శివరాత్రి నేపథ్యంలో భారీ సంఖ్యలో యాత్రికులు మహా కుంభమేళాకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## పాత ఆదాయం పన్ను విధానానికి నిర్మలమ్మ రాంరాం..

### అందరూ కొత్త విధానంలోనే ఐటీ ఫైల్ చేయాలా..?!



వచ్చే ఆర్థిక సంవత్సరా (202526)నికి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సర్వ సన్నద్ధం అయ్యారు. ఎప్పటి మాదిరే వేతన జీవులు ఆదాయం పన్ను చట్టంలో మినహాయింపులు పెంచుతారని ఆశిస్తున్నారు. అయితే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ).. కేంద్ర ప్రభుత్వానికి ప్రీబడ్జెట్ సిఫారసుల పేరిట కొన్ని ప్రతిపాదనలు చేసింది. పాత ఆదాయం పన్ను విధానంలోని మినహాయింపులను దశల వారీగా తొలగిస్తూ ఆదాయం పన్ను చెల్లింపు వ్యవస్థను సంఘటితం చేయాలని సూచించింది. మొత్తం 8.2 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులను నూతన ఆదాయం పన్ను విధానంలోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. 2024జూలైలో 202425 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తూనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 1961ఆదాయం పన్ను చట్టాన్ని సమగ్రంగా సమీక్షించి ఆధునీకరిస్తామని, టాక్స్ ఫ్రేమ్‌వర్క్‌ను సరళతరం చేస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయం పన్ను చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పిస్తారని వార్తలొస్తున్నాయి.

### ఎస్బీఐ ప్రతిపాదించిన ప్రీ-బడ్జెట్ సూచనలివే..

- నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్పీఎస్) కింద మినహాయింపు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపు.
- ఆదాయం పన్నుచట్టంలోని 80డీ సెక్షన్ కింద వైద్య ఆరోగ్య బీమా కవరేజీ మినహాయింపు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంపు.
- రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి తగ్గించాలి.
- బ్యాంకు డిపాజిట్లపై పన్ను 15 శాతం చేయాలి.
- ఆరోగ్య బీమా లేదా ఎన్పీఎస్ పరిమితి రూ.50/75 వేలు లేదా రూ.లక్ష వరకూ పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.74 వేల కోట్ల నుంచి రూ.1.08 లక్షల కోట్లు నష్టం.
- రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం కల వారిపై 30 శాతం పన్ను కొనసాగించినా రూ.1015 లక్షల మధ్య ఆదాయం గల వారిపై 15శాతం పన్ను విధించాలి. హెల్త్‌కేర్/ ఎన్పీఎస్ మినహాయింపులు రూ.25,000/ రూ.50,000 లేదా రూ.50 వేలు /75 వేలు లేదా రూ.50 వేలు లేదా రూ.లక్ష పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.16 వేల నుంచి రూ.50 వేల కోట్ల నష్టం. అదే సమయంలో మధ్య తరగతి కుటుంబాలకు రూ.34,000 నుంచి రూ.1.15 లక్షల వరకూ ఆదా అవుతుంది.
- రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి పరిమితం చేయాలి. రూ.1015 లక్షల్లోపు ఆదాయం గల వారిపై 15 శాతం విధించాలి. హెల్త్‌కేర్, ఎన్పీఎస్ మినహాయింపులను బట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.85,000 కోట్ల నుంచి రూ. 1.19 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుంది.
- మధ్య తరగతి కుటుంబాలకు బెనిఫిట్లు కల్పించడం వల్ల ద్రవ్య లభ్యతపై మోస్తరు ప్రభావం పడుతుంది. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై 30 శాతం ఐటీతోపాటు రూ.1015 లక్షల్లోపు ఆదాయం గల వారికి పన్ను తగ్గింపుతో నేరుగా డిస్పోజబుల్ ఇన్‌కం వల్ల ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందని ఎస్బీఐ పేర్కొంది.

ఒకవైపు ప్రత్యక్షంగా ఆదాయం పన్ను చెల్లిస్తూ, మరోవైపు అధిక జీఎస్టీ రేట్లు చెల్లించాల్సి వస్తున్నదని మధ్య తరగతి పన్నుచెల్లింపుదారులు అంటున్నారు. ఇది అసమానతలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పట్టణాల్లో ఆహార వస్తువుల ధరలు ప్రజల డిస్పోజబుల్ ఇన్‌కం హరించేస్తాయి. ఫలితంగా ప్రయివేట్ వస్తువుల వినియోగం తగ్గుతుంది. తాత్కాలికంగా ఆదాయం నష్టపోయినా దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఖాజానకు మేలు జరుగుతుందని ఎస్బీఐ ప్రీ - బడ్జెట్ సూచనల్లో పేర్కొంది.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## ఆప్ హామీల వర్షం

### ఉచితంగా రూ. లక్ష అందజేత.. ఆటో డ్రైవర్ల కూతుర్లకు వర్తింపు

15 గ్యారెంటీలతో కూడిన మేనిఫెస్టో.. ఢిల్లీ ఎన్నికల సందర్భంగా విడుదల

విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యం.. వృద్ధులకు ఉచిత వైద్యం..

విద్యార్థులకు ఫ్రీ బస్సు జర్నీ.. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన



**మహా:** ఫిబ్రవరి 5న దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచేందుకు పార్టీలకు ఎన్నికల హామీలను ప్రకటిస్తున్నాయి. సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ కూడా తన మేనిఫెస్టోను ప్రకటించింది. విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా ఆప్ హామీల వర్షం కురిపించింది. పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆ ఎన్నికలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. మొత్తం 15 గ్యారెంటీలతో కూడిన మేనిఫెస్టోను ఆప్ విడుదల చేసింది. అందులో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం వంటి పలు కీలక హామీలు ఉన్నాయి. అతి ముఖ్యమైన హామీని సైతం ఆప్ ఇచ్చింది. వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను ఏర్పాటు చేస్తామంటూ ఆప్ హామీ ఇచ్చింది. అదేవిధంగా ఆటో, ట్యాక్సీ, ఈరిక్షా డ్రైవర్ల కుమార్తెల పెళ్లిళ్లకు రూ. లక్ష అందజేస్తామంటూ హామీ ఇచ్చింది. వీటితోపాటుగా సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం

- 14 సవరణలతో వక్ఫ్ సవరణ బిల్లు
- ఆమోదించిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ
- 31న లోక్ సభకు అందజేత

మహా : వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ (జేపీసీ) పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా, 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. ఫలితంగా ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పని చేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.

## ఉత్తరాఖండ్ యూసీసీ అమలు

### విధివిధానాల పోర్టల్ ప్రారంభం

- షెడ్యూల్డ్ తెగలకు మినహాయింపు
- ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి వ్యతిరేకం కాదు
- యూసీసీ అమలుతో మహిళా సాధికారత
- సీఎం పుష్కర్‌సింగ్ ధామి



**మహా:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వచ్చింది. దానిలోని విధివిధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామంటూ ఆయన వెల్లడించారు. ఉమ్మడి పౌరస్మృతిని అమల్లోకి తీసుకొచ్చిన ఈరోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజు అంటూ ఆయన పేర్కొన్నారు. దేశంలోనే యూసీసీని అమలుచేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందంటూ సీఎం పుష్కరి సింగ్ ధామి వ్యాఖ్యానించారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్య వివాహాలు, ట్రిపుల్ తలాక్, విడాకులు, బహుభార్యత్వం, ఆస్తుల వారసత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడం కోసం యూసీసీ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలు షెడ్యూల్డ్ తెగలకు ఇది వర్తించదని, దీంతో ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చంటూ ఆయన పేర్కొన్నారు.

## కేంద్రం సంచలన నిర్ణయం

### ఇక అందరూ ఆ సమయాన్ని పాటించాల్సిందే

**ఢిల్లీ, నేషనల్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా అధికారిక, వాణిజ్య రంగాల్లో ఒకేలా ఇండియన్ స్టాండర్డ్ టైమ్‌ను వినియోగించడాన్ని తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వినియోగదారుల మంత్రిత్వ శాఖ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 14 వరకు ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. ఎవరైనా కూడా ఈ నిర్ణయంపై తమ అభిప్రాయాలను పంచకోవచ్చు. సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. లీగల్ మెట్రాలజీ (ఇండియన్ స్టాండర్డ్ టైమ్) రూల్స్, 2024.. సమయపాలన పద్ధతులను ప్రామాణీకరించేందుకు చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. చట్టపరమైన, పరిపాలనా, వాణిజ్య, అధికారిక డాక్యుమెంట్స్‌కు ఇలా అన్నింటికీ ఒకే సమయ సూచనగా ఇది తప్పనిసరి చేస్తుంది. ఈ డ్రాఫ్టింగ్ రూల్ ప్రకారం.. కామర్స్, రవాణాశాఖ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లీగల్ కాంట్రాక్ట్స్, ఆర్థిక కార్యకలాపాలతో పాటు అన్ని రంగాలకు ఈ ఐఎస్‌టీ సమయాన్ని తప్పనిసరి చేస్తుంది. అధికారిక, వాణిజ్య పరంగా ఐఎస్‌టీ సమయ కాకుండా ఇతర




సమయాన్ని పాటించడాన్ని నిషేధించడం, ప్రభుత్వ కార్యాలయాలు, ఇన్‌స్టిట్యూషన్లలో తప్పనిసరిగా ఐఎస్‌టీ సమయాన్ని ప్రదర్శించడం లాంటి కీలక నిబంధనలు తాజాగా తీసుకొచ్చిన ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. జాతీయ మౌళిక సదుపాయలు, టెలికమ్యూనికేషన్స్ బ్యాంకింగ్, డిఫెన్స్, 5జీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి రంగాల్లో కచ్చితమైన సమయాన్ని పాటించాలనే ప్రయత్నంలో భాగంగానే తాజాగా ఈ ప్రతిపాదన వచ్చింది. స్ట్రాటాజిక్, నాన్ స్ట్రాటాజిక్ రంగాల్లో నానోసెకండ్ల కచ్చితత్వంతో సమయాన్ని పాటించడం అత్యంత అవసరమని ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి అన్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఖగోళ శాస్త్రం, నేవిగేషన్, శాస్త్రీయ పరిశోధన లాంటి ప్రత్యేకమైన రంగాలకు మాత్రం ఈ సమయ పాలనపై మినహాయింపు ఉండనుంది.

**ఇస్రోతో కలిసి పటిష్టవిధానం**

వినియోగదారుల వ్యవహారాల విభాగం.. నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ అండ్ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ తో కలిసి పటిష్టమైన సమయ విధానాన్ని, దానికి సంబంధించిన యంత్రాంగాన్ని అభివృద్ధి చేయనుంది. ఎవరైన ఈ ఐఎస్‌టీ సమయ పాలనకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే వారికి జరిమానా కూడా ఉండనుంది. కేంద్రం తీసుకున్న ఈ డ్రాఫ్టింగ్ రూల్స్‌పై ఫిబ్రవరి 14 వరకు ప్రజలు దీనిపై సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ వీటిని స్వీకరించనుంది.

## వర్షాలు కురిసినా లాభం లేదు!

### విష పదార్థాలు కొట్టుకొస్తాయని లాస్ ఏంజెల్స్ వాసుల్లో ఆందోళన



**న్యూయార్క్:** అమెరికాలోని కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయనే వార్త ప్రజలకు సంతోషాన్ని ఇవ్వడం లేదు. లాస్ ఏంజెల్స్ కౌంటీలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కార్చిచ్చు కొనసాగుతుండగా, శనివారం నుంచి మొదలైన కొద్దిపాటి వర్షం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందా? కీడు జరుగుతుందా? అనే ఆందోళన తీవ్రమవుతున్నది. ఈ వారాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ ప్రకటించింది. వర్షం నెమ్మదిగా, నిలకడగా కురిస్తేనే ఈ ప్రాంతానికి ప్రయోజనకరమని అధికారులు చెప్తున్నారు. కుండపోత వర్షాలు కురిస్తే, ఒకేసారి వరదలు వస్తాయని, ఫలితంగా విషపూరిత రసాయన పదార్థాలు కొండ దిగువ ప్రాంతాలకు కొట్టుకొస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# కన్నప్ప నుంచి ఫస్ట్ లుక్ అప్‌డేట్


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

## ఈసారి మైథలాజికల్ జోనర్‌లో..
# త్రివిక్రమ్ అల్లు అర్జున్ కొత్త సినిమా వివరాలివే..!

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ఇంట్రెస్టింగ్ కాంబోల్లో ఒకటి త్రివిక్రమ్ శ్రీనివాస్ అల్లు అర్జున్. ఇప్పటికే ఈ ఇద్దరి కాంబోలో వచ్చిన జులాయి, సన్నాఫ్ ఆఫ్ సత్యమూర్తి మంచి హిట్స్‌గా నిలిచాయి. ఇక త్రివిక్రమ్‌బన్నీ మరోసారి AA22 ప్రాజెక్టుతో రాబోతున్నారని తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. శివపార్వతుల పుత్రుడు లార్డ్ కార్తికేయ (సుబ్రహ్మణ్యేశ్వర స్వామి)ప్రయాణం నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమా సోషియో మైథలాజికల్ ఫాంటసీ నేపథ్యంలో ఉండబోతుందని ఓ వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ మూవీ తండ్రీకొడుకుల (శివుడు కార్తికేయ) పున:కలయికను చూపించబోతుందట. ఇంకేంటి మరి ఇదే నిజమైతే మాటల మాంత్రికుడుగా పేరున్న త్రివిక్రమ్ కాంపౌండ్ నుంచి మరో బ్లాక్ బస్టర్ ఖాయమైనట్టేనని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.

గాడ్ ఆఫ్ వార్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించనున్నారని ఇన్‌సైడ్ టాక్. ఏఏ22 అనౌన్స్‌మెంట్ వీడియో కూడా త్వరలోనే రిలీజ్ చేయబోతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఇటీవలే పుష్ప 2 ది రూల్ సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు బన్నీ. గతేడాది గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు త్రివిక్రమ్. ఈ సారి బన్నీతో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తీయబోయే సినిమా ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.






# కింగ్ సినిమాపై అప్‌డేట్‌ని పంచుకున్న షారుఖ్ ఖాన్

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నుంచి గతేడాది ఒక్క సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రాలేదన్న విషయం తెలిసిందే. 2023లో పఠాన్, జవాన్, డంకీ సినిమాలతో హిట్లు అందుకున్న కింగ్ ఖాన్ ఆ తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు కనిపించలేదు. అయితే తాజాగా షారుఖ్ కింగ్ అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. మొదట ఈ ప్రాజెక్ట్‌కు అందరూ సుజయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తున్నాడు అనుకున్నారు కానీ తాజాగా ఈ ప్రాజెక్ట్ సిద్ధార్థ్ ఆనంద్ చేతిలోకి వెళ్లినట్లు తెలుస్తుంది. సిద్ధార్థ్ ఆనంద్ ఇంతకుముందు షారుఖ్‌తో పఠాన్ అనే సినిమా తెరకెక్కించాడు. అయితే కింగ్ సినిమా నుంచి గత కొన్ని రోజులుగా ఏ అప్‌డేట్ లేదన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి పలు విషయాలను పంచుకున్నాడు షారుఖ్. ఆదివారం దుబాయ్‌లోని ఒక వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన షారుఖ్ మాట్లాడుతూ.. తన అప్‌కమింగ్ ఫిల్మ్ కింగ్ సినిమాపై స్పందించాడు. కింగ్ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ చిత్ర దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ చాలా చాలా స్ట్రిక్ట్. పఠాన్ అనే సినిమా కూడా తానే తెరకెక్కించాడు. అయితే తన




సినిమాలకు సంబంధించి అన్ని విషయాలను చాలా సీక్రెట్‌గా ఉంచుతాడు. నాతో కూడా ఈ సినిమాకు సంబంధించి ఎటువంటి విషయాలను బయటపెట్టవద్దని తెలిపాడు. అందుకే సినిమా గురించి ఏం బయటకి చెప్పట్లేదు. కానీ మీకు మాట మాత్రం ఇస్తున్న ఈ చిత్రం చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతుంది అంటూ షారుఖ్ చెప్పుకోచ్చాడు. షారుఖ్‌తో పాటు, ఈ చిత్రంలో షారుక్ కూతురు సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్, అభయ్ వర్మ కూడా ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.




# జననాయకుడిగా దళపతి
## అభిమానులతో సెల్ఫీ తీసుకున్న విజయ్

తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ నటిస్తున్న చివరి చిత్రం మీద అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'జన నాయగన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా టైటిల్ ప్రకటనతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో విజయ్ అభిమాన సమూహంతో సెల్ఫీ తీసుకుంటూ చిరునవ్వుతో కనిపిస్తున్నారు. రాజకీయ రంగప్రవేశం నేపథ్యంలో కెరీర్‌లో తనకు ఇదే చివరి చిత్రమని విజయ్ గతంలోనే ప్రకటించారు. దళపతి విజయ్ రాజకీయ సిద్ధాంతాలు, కార్యచరణను ఆవిష్కరించే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారని సమాచారం. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.






## విండీస్ స్పిన్నర్ సూపర్ షో..
# రెండో టెస్టులో పాక్ ఓటమి

**ముల్తాన్:** పాకిస్తాన్‌తో జరిగిన రెండో టెస్టులో 120 రన్స్ తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ఇవాళ ఆట మూడవ రోజున పాకిస్థాన్‌ను 133 రన్స్‌కే ఆలౌట్ చేసింది విండీస్. స్పిన్నర్ జోమెల్ వారికన్‌అ ద్భుత బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లు తోకముడిచారు. దాదాపు 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ గడ్డపై టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ విజయాన్ని నమోదు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వారికన్ 27 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఈ సిరీస్‌లో అతని ఖాతాలోకి 19 వికెట్లు చేరాయి. ఈ ఓటమితో పాకిస్థాన్.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ టేబుల్‌లో దిగువ స్థానానికి పడిపోయింది. సోమవారం 4 వికెట్లకు 76 రన్స్ వద్ద బ్యాటింగ్ ప్రారంభించిన పాకిస్థాన్.. ప్రారంభంలోనే ఓవర్‌నైట్ బ్యాటర్లను కోల్పోయింది. ముల్తాన్ మైదానంలో జరిగిన ఫస్ట్ టెస్టులో.. వెస్టిండీస్ 127 రన్స్ తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే రెండో టెస్టును అదే వేదికపై ఆడినా.. విండీస్ స్పిన్నర్ వారికన్ ఉచ్చులో పాక్ బ్యాటర్లు పడిపోయారు. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ టేబుల్‌లో పాక్ 9వ స్థానాన్ని, విండీస్ 8వ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా ఫైనల్‌కు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే.



# బుమ్రాకు టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

దుబాయ్: పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ను.. ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇవాళ ఆ ప్రటకన చేసింది. స్వదేశీతో పాటు విదేశీ పిచ్‌లపై .. 20204లో బుమ్రా సత్తా చాటాడు. తన స్పీడ్ బౌలింగ్‌తో భారత్‌కు కీలక విజయాలను అందించాడు. 2024లో అతను 13 టెస్టు మ్యాచ్‌లు ఆడి.. 71 వికెట్లను తీసుకున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని మళ్లీ టెస్టులు ఆడిన బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 31 ఏళ్ల బుమ్రా గత ఏడాది 14.92 సగటుతో వికెట్లు తీసుకున్నాడు. ఐసీసీ తన ప్రెస్ రిలీజ్‌లో బుమ్రా బౌలింగ్ రికార్డులను విశేషంగా మెచ్చుకున్నది. ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో భారత జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లోనూ అతను అత్యధికంగా వికెట్లను తీశాడు.



# స్మృతి మందానాకు ఐసీసీ వన్డే మహిళా క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు

**ముంబై:** భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానాకు.. 2024 ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో స్మృతి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13 వన్డేల్లో 747 రన్స్ చేసిందామె. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 30 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో.. తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో .. స్మృతి మందానా కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. 2024లో ఆమె 13 మ్యాచుల్లో 747 రన్స్ చేసింది. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమౌంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి మందానా.. నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.





# జనై భోస్లేతో డేటింగ్ వార్తలపై స్పందించిన సిరాజ్..!

హైదరాబాద్ బౌలర్ మహ్మద్ సిరాజ్, బాలీవుడ్ సింగర్ జనై భోస్లే డేటింగ్‌లో ఇటీవల వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ముంబయిలో జనై భోస్లే 23వ జన్మదిన వేడుకల్లో సిరాజ్ పాల్గొనడం.. వేడుకల ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేయడంతో ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఆ ఫొటోల్లో సిరాజ్, జనై సన్నిహితంగా ఉండడంతో ఇద్దరు రిలేషన్‌లో ఉన్నారని సోషల్ మీడియా కోడై కూసింది. పలువురు యూజర్లు సైతం ఇద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారా? అంటూ ప్రశ్నించారు. ఇక ఈ వార్తలపై సిరాజ్ స్పందించాడు. రిలేషన్ వార్తలను ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశాడు. తనకు జనై భోస్లే సోదరిలాంటి దని తెలిపాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. జనై లాంటి సోదరి తనకు ఎవరూ లేరని.. ఆమె లేకుండాను తాను ఉండాలనుకోనని పేర్కొన్నాడు. నక్షత్రాలతో చంద్రుడు ఉన్నట్లుగా.. ఆమె వెయ్యి మందిలో ఒకరు అంటూ సిరాజ్ స్పందించాడు. మరో వైపు జనై సైతం స్పందించింది. సిరాజ్ తనకు ప్రియమైన సోదరుడంటూ డేటింగ్ వార్తలకు ఫుల్‌స్టాప్ పెట్టింది. జనై భోస్లే బాలీవుడ్ ప్రముఖ సింగర్ ఆశా భోస్లే మనుమనరాలు. జనై సైతం ప్రస్తుతం సింగర్‌గా కొనసాగుతున్నది. త్వరలోనే బాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com



## జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా చేయాలి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

కర్నూలు, మహా : జిల్లాలో ఈ నెల 30 వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు నిర్వహించనున్న స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్బా షా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సునయన ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారు కుష్ఠు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ, స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమిష్టి కృషితో జిల్లాను కుష్టు రహిత జిల్లాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కుష్టు వ్యాధికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డయోగ్నసిస్, చికిత్స ఉచితంగా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారని, కుష్ఠు వ్యాధి లక్షణాలు వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..తొలి దశలోనే కుష్టు వ్యాధిని గుర్తించి, పూర్తి చికిత్స అందిస్తే, జబ్బును పూర్తిగా నయం చేసి అంగవైకల్యాలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.. కుష్ఠు వ్యాధి సోకిన వారిపట్ల మేము ఎలాంటి వివక్ష ప్రదర్శించకూడదని, పూజ్య బాపూజీ ఆశించినట్లుగా సమాజంలో కుష్ఠు వ్యాధిగ్రస్తుల పట్ల వున్న వివక్షను, చిన్నచూపును తొలగించి, వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాలా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్ఠు, ఎయిడ్స్ & టీబీ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. శాంతి కళ, జిల్లా న్యూక్లియస్ వైద్యాధి కారి డాక్టర్ జి మల్లికార్జున రెడ్డి, జి. విజయ ప్రకాష్, వై . సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు, సాగుభూమి సాధించే వరకు పోరాటం

**ప్రభుత్వం స్పందించకపోతే చలో అసెంబ్లీకి పిలుపునిస్తాం..కడప కలెక్టరేట్ ముట్టడిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**కడప. మహా:** పేదలకు ఇంటి స్థలాలు, సాగుభూమి సాధించే వరకు పోరాటం చేస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే చలో అసెంబ్లీ కి పిలుపునిస్తాం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హెచ్చరించారు. కడప కలెక్టరేట్ ముట్టడిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో బాగంగా పట్టణాల్లో 2సెంట్లు, గ్రమాల్లో 3సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షలు, 2ఎకరాల సాగుభూమి హామీ తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో కేవలం 1సెంటు స్థలంలో ఇండ్లు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవాలన్న షరతులకు బయపడి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే ఖండింపు ఆయకంలో ఇండ్లును కోల్పోవలసి వచ్చిందన్నారు. ఇంటి స్థలం, నిర్మాణ వ్యయం సరిపోదని నూటికి తొంబైశాతం ప్రజలు నిర్మాణానికి ముందుకు రాలేదు అన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాల మూలంగా ఇంటిపన్ను, నీటిపన్ను, కరెంటు బిల్లు, నిత్యావసర వస్తువు ధరలు అమాంతం పెరగిన పర్వావస్థానం, ఇంటి నిర్మాణ వ్యయం అమాంతం పెరగడం వాటి ప్రభావం ఇంటి బాడుగలు దినసరి కూలీకి పోయి జీవనం సాగిస్తున్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లించలేని స్థాయికి చేరుకున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. పోనీ సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే ఒక జీవిత కాలం సరిపోవడం లేదు. జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న సంకల్పం సాకారం కాక అధికారులు, పాలక ప్రభుత్వాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడంలేదు అన్నారు. పేదలకు ఇంటిస్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు విలువైన ప్రభుత్వ వంక,వాగు, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, ఇనాం, వక్ఫ్, గుట్టలు, అటవీ భూములు చివరికి స్మశానాలను కూడా వదలకుండా ఆక్రమించి అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్న డికెటి మాఫియా కొమ్ముకాస్తున్నారు అని ఆరోపించారు. విధి లేక పేదవాడు గుడిసె వేసిన, సాగు చేసుకున్నా రెవిన్యూ పోలీస్ అధికారులు వారిపై దాడి చేసి, కేసు పెట్టి జైలుకు పంపుతున్నారని ఖద్దరు చొక్కాల మాటున కబ్జాదారులను సమర్థిస్తున్నారని వారు ఆరోపించారు. రీసర్వే, 22ఏ చట్టసరవణ (ఫ్రీహెూల్డ్), ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పేరుతో ప్రభుత్వ భూములకే కాకుండా ప్రైవేటు వ్యక్తిగత ఆస్తులకే రక్షణలేకుండా పోతుందని ప్రజలు తీవ్ర అభ్యంతరం తెలిపి గత ప్రభుత్వానికి బుద్ధిచెప్పారు కానీ నేడు కూటమి ప్రభుత్వం తిరిగి వాటి యధావిదిగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నది అని, ఇదే అమలు అయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చేతుల్లో ఉన్న అరా కోర భూములు కూడా ఆధిపత్య కులాల చేతుల్లోకి పోతాయని 70 సంవత్సరాల భారతావనిలో సాధించిన ప్రగతి ఉన్న భూమిని కోల్పోయి ఆర్థిక రాజకీయ సామాజిక వివక్షతకు గురై ఎలాంటి ఆధారం లేని జీవచ్ఛవాలుగా మిగిలిపోతారు అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలం పక్కా గృహం మంజూరయ్యి కట్టుకొని లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఫ్రీహెూల్డ్లో అసైనీతో ప్రమేయం లేకుండానే తప్పుడు డాక్యుమెంట్లు తయారు చేసుకుని అడ్డగోలుగా భూములను మ్యుటేషన్ చేయించుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి అన్నారు.దశాబ్ద కాలంగా నివాసముంటున్న పోరుమామిళ్ళ (మం) తిరుపతిరెడ్డి కాలని, బద్వేల్ (మం) భగత్ సింగ్నగర్, సి. కొత్తపల్లె సి. ఆర్ నగర్, బాకరాపేట సిపిఐ కాలనీ, గోపవరం (మం) పిపి కుంట సిపిఐ పేదల కాలనీల్లో పట్టాలివ్వకుండా, మౌళిక సదుపాయాలు కల్పించకుండా వివక్షత చూపుతున్నారు అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కొమ్ము కాస్తూ ప్రభుత్వ భూములను కాజేస్తున్న వారి భరతం పట్టకుండా పేదల గుడిసెలు జోలికి వస్తే ప్రతిఘటన తప్పదని వారు హెచ్చరించారు. పేదలకు భూమి సాధన కోసం ఉంటే భూమి తల్లి ఒడిలో ఉంటాం కాదంటే జైళ్లకు వెళ్లేందుకు కూడా వెనకాడబోమని వారు హెచ్చరించారు గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు సాగుభూమి కేటాయింపుల్లో అధికారపార్టీ నేతల చేతివాటం ప్రదర్శించి నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగడం లేదు. గతంలో ఎప్పుడో జర్డెచ్ఎసి (జిల్లా హరిజన డెవలప్మెంట్ కార్పోరేషన్), సొసైటీల ద్వారా ఇచ్చిన భూములకు ఎలాంటి హక్కులు కల్పించకపోవడం వల్ల వారు ప్రభుత్వం నుండి ఎలాంటి వ్యవసాయ రాయితీలు పొందలేకపోతున్నారు. గతంలో టిడ్కో ఇళ్ళకోసం డబ్బులు చెల్లించిన లబ్దిదారులకు ప్లాట్లు స్వాధీనం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ జిల్లాలో పోరుమామిళ్ల అక్కెం గుండ్ల నుండి అట్లూరు వరకు, పొలతల నుండి ప్రొద్దుటూరు వరకు విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని గతంలో పోరాడి సాధించుకున్న ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఉల్లంఘించి వందల ఎకరాలతో ఎస్టేట్లు యదేచ్ఛగా వెలుస్తున్నాయి అన్నారు అన్నారు. కడప కలెక్టరేట్ ఎదురుగా, ద్వారకా నగర్ లో భూ ఆక్రమణలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు అని అన్నారు.



## పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

- రాయలసీమ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి...
- గండికోట పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ

**కడప, మహా:** రాయలసీమలో నేటిపారుదలకు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టి పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సోమవారం పెద్దల ఈశ్వర్ రెడ్డి గండికోట జలాశయం ను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్రాంతి కేబుల్ 5 జిల్లాలలో మాత్రమే ఘనంగా చేసుకున్నారని రాయలసీమలో మాత్రం వర్షాలు పడక వంటకాలవలు పూర్తిగా కాక పంటలు చేతికి రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పండగ వాతావరణం కనబడలేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు ప్రతి సోమవారం పోలవరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అదే పదేపదే చెబుతున్నారు తప్ప రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేసే దాంట్లో దృష్టి సారించలేదన్నారు రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రాబోయే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు వాలేరి నగరి సృజల స్రవంతి లో భాగమైన గండికోట వాణికొండ సర్వరాయ సాగర్ ప్రాజెక్టులు పూర్తి అయినప్పటికీ వంటకాలవలు లేక కళ్ళముందే నీళ్లు ఉన్నా పైరుకు మళ్లించలేని దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు . ఎన్నికలలో గెలిచే వరకు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రాజెక్టులు నీళ్లు గురించి మాట్లాడుతారు తప్ప గెలిచిన తర్వాత వ్యాపారాలు కమిషన్ల కోసం ప్రాకులాడుతారన్నారు . రాయలసీమ ప్రాంతంలో విశాలమైన, సారవంతమైన నేలలు ఉన్నప్పటికీ నీళ్లు లేకపోవడంతో పంటలు పండించుకోలేక పెట్టిన పంటలు సరిగ్గా పండగ చేసిన అప్పులు తీరక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకుంటున్నా...రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు . రాయలసీమ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి ప్రతి ఎకరాకు ప్రతి గ్రామానికి సాగునీరు తాగునీరు అందించాలని వారు కోరారు రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై ఫిబ్రవరిలో పెద్ద సదస్సు నిర్వహిస్తున్నామని రైతులు రైతు సంఘాలు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర , ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్ వి సుబ్బారెడ్డి , కొండాపురం సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు , జేఈ సుదర్శన్ , రాంప్రసాద్ లు గండికోట ప్రాజెక్టు గురించి వివరించారు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జనవరి 27 , మహా:**లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఫలితాలు వెల్లడించడం నేరమని జిల్లా స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ సలహా మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల తక్కువ జననాలు సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, హిరమండలం, సంతబొమ్మాలి మండలాల్లో నమోదవుతున్నాయని వెంటనే ఆయాచోట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గడిచిన మూడు నెలల కాల పరిధిలో రిజిస్ట్రేషన్, అబార్షన్, డెలివరీలు పరిశీలించి కారణాలు తెలుసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ ఫారం ఎఫ్ తప్పకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల బాలికలు ఇద్దరూ సమానమేనని, ఆడపిల్లలు పుట్టడం ఒక వరమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టీవీ బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 114స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పది స్కానింగ్ కేంద్రాలు మినహా మిగిలిన అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్నాయని, ఆయాచోట్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథ రావు మాట్లాడుతూ ప్రతి గర్భిణికి ప్రసవానికి ముందు అనంతరం ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాలను గురించి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. అవగాహన లేమి కూడా స్త్రీ పురుష జనాభా నిష్పత్తిలో పెద్ద ఎత్తున తేడాలు రావడానికి కారణమని చెప్పారు. ఎచ్చెర్ల మండలంలో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో అదనపు డిఎంహెచ్వో టి. శ్రీకాంత్, రిటైర్డ్ జిల్లా జడ్జి పప్పల జగన్నాథ రావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతి శ్రీ, కమిటీ సభ్యులు వైద్యులు రాజేష్ కుమార్ ప్రధాన్, పి. స్వర్ణలత, విద్యాసాగర్, వివిధ ఎన్జీవో సంఘాల తరపున ఆర్ .శ్రీనివాసరావు, మంత్రి వెంకటస్వామి, రమణమూర్తి, డిఐఓ రామదాసు, డీపీఎంవో బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబును నమ్మే ఏపీలో పెట్టుబడులు

**కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**

**కడప, మహా:** లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ లు పనిచేస్తున్నరని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. కమలాపురం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సి ఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్దా వోస్ పర్యటన విజయవంతమైందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం హయంలో పూర్తిగా వెనుకబడిన ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటికి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు ముందుకెల్తున్నారన్నారు. మా ఎమ్మెల్యేలతో ఎప్పుడు చర్చించిన మంత్రి లోకేష్ గ్రామస్థాయి నుండి చిన్న పెద్ద వ్యాపారవేత్తలను తయారు చేయడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు మీరంతా సహకరించాలని మమ్మల్ని కోరుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల్లోనే ఐదు లక్షల కోట్లకు పైగా పెట్టుబడను తెచ్చిన ఘనత మా సి ఎం చంద్రబాబు నాయుడుదని, గత ఐదు సంవత్సరాలు వైసీపీ రాష్ట్ర అభివృద్ధిని మరచిందన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడటంతో రావలసిన పరిశ్రమలు కూడా వెనక్కు వెళ్లాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బృందాన్ని నమ్మి పెట్టుబడుల పెట్టడానికి అనేక సంస్థలు ముందుకొచ్చాయన్నారు.

## క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం మన్యం జిల్లా, మహా:** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ పోలీస్ స్టేషన్ లిమిట్స్ శంబర గ్రామంలో తేది 27,28,29న మూడు రోజులపాటు అంగరంగ వైబవంగా జరగబోయే ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా,గిరిజన దేవతగా పేరు గాంచిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా శంబర గ్రామంను సందర్శించి శంబర గ్రామంలో జరుగుతున్న బందోబస్ట్ ఏర్పాట్లు,బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రతీ పాయింట్ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. సిరిమాను తిరిగే ప్రాంతాలను, ఆలయం పరిసర ప్రాంతాలు, అలాగే క్యు లైన్లు , బారికేడ్స్ ఏర్పాట్లును, పార్కింగ్ స్తలాలు, ట్రాఫిక్ మోనటరింగ్ తదితర ఏర్పాట్లును జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు సందర్శించారు. సిరిమాను, పూజారి తరలింపులో ఎటువంటి ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో బందోబస్తు నిర్వహించే అధికారులు,సిబ్బంది విధులు గురించి అడిగి తెలుసుకొని పరిశిలించి అధికార్లుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. షిఫ్ట్ డ్యూటీలకు హాజరయ్యే అధికారులు,సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి దర్శనం కోసం ఆలయం వెనుక భాగం నుండి ఎవ్వరినీ, ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించవద్దని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.



ప్రదానంగా సిరిమాను చూసేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు ఓడిస్సా రాష్టాల నుండి బక్తులు వచ్చే ఆస్కారం ఉన్నందున, భక్తులు తాకిడి ఎక్కువ అయ్యే సమయంలో బందోబస్ట్ ను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే సిరిమాను తిరిగే రూట్ మొత్తంను తిరిగి పరిశిలించి ఎటువంటి అవాంచనీయ సంగటనలు జరగకుండా అదేసమయంలో బక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సిరిమాను జాతరను నడిపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అదనపు ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్,పార్వతీపురం ASP అంకిత సురాన, ఏఆర్ డీ ఎస్పీ థామస్ రెడ్డి, ఏ ఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సిఐ రంగనాధం, సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ మరియు పలువురు సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేశ్ రెడ్‌బుక్‌కు మా ఇంట్లో కుక్క కూడా భయపడదు

**మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**మహా:** ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు స్పందించారు. సోమవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పారు. అప్పుల పేరుతో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అప్పులున్నా సరే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చంద్రబాబు అప్పట్లో చెప్పారు కదా. ముందే పసిగట్టిన జగన్.. చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు సాధ్యం కాదని ఆనాడే చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అసలు నిజం బయటపడింది. దావోస్ పర్యటనకు ఎంత ఖర్చు పెట్టారో ప్రజలకు వివరించారు. అసలు చంద్రబాబు దావోస్ పర్యటనకు ఎందుకు వెళ్లినట్టు.?. దావోస్‌కు వెళ్లి పైసా పెట్టుబడి కూడా తీసుకురాలేదు. గతంలో గ్లోబల్ సమ్మిట్‌కు వెళ్లి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఆ రూ. 10 లక్షల కోట్లు ఎక్కడ పెట్టుబడి పెట్టారు. 20 లక్షల ఉద్యోగాలు కూడా వస్తున్నాయని చెప్పారు.. అవి ఎవరికి ఇచ్చారో బయటపెట్టాలి.' అంటూ అంబటి పేర్కొన్నారు. అదేవిధంగా నారా లోకేశ్ రెడ్‌బుక్ గురించి మాట్లాడుతూ.. ఆ రెడ్ బుక్ కు తమ ఇంట్లో కుక్క కూడా భయపడదని అంబటి ఎద్దేవా చేశారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గబోమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ శంబర పోలమాంబ అమ్మవారు జాతర

- వేడుకగా శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర
- నేడు, రేపు జాతర.. నేడు సిరిమానోత్సవం





**పార్వతీపురం మన్యం జిల్లా, మహా:** తెలుగునాట ప్రతి పల్లెలోను ఓ గ్రామ దేవత పేరిట పార్వతీదేవిని అమ్మవారుగా పూజిస్తారు. ఉత్తరాంధ్రలో ఆరాధ్య దేవతలుగా విజయనగరం పైడిమాంబ, శంబర పోలిమాంబగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణా ప్రాంతంలో సమ్మక్కసారక్క జాతరలు ప్రసిద్ధి కాగా ఉత్తరాంధ్రలో ప్రసిద్ధమైనది శ్రీ శంబర పోలమాంబ. శంబర ప్రాంతము పూర్వము దండకారణ్య ప్రాంతముగా ఉండేది. శంబాసురుడనే రాక్షసుడు ఈ ప్రాంతాన్ని పరిపాలించేవాడు. ఇతను మహా పరాక్రమవంతుడు, మాయావి, ఈయన పరిపాలనలో ప్రజలు, మునులు, ఘోరమైన చిత్రహింసలు అనుభవించేవారు. రాక్షసరాజు బారినుంచి రక్షించమని అప్పటి ప్రజలు, తపస్సంపన్నులు శక్తిస్వరూపిణిని వేడుకోవడముతో ఆమె పోలేరేశ్వరిగా అవతారమెత్తి, శంబాసుర రాక్షసుడుని సంహరించి సుఖశాంతులు కలుగజేసింది. అప్పటినుండి పోలేశ్వరి పోలమాంబగ ప్రాచుర్యము పొంది ఈ ప్రాంతపు ఆరాధ్య దైవముగా పూజలందుకొంటుంది. శంబాసుర రాక్షసరాజు పరిపాలనలో ఈ ప్రాంతము ఉండటంతోఈప్రాంతానికిశంబరఅనిపేరువచ్చింది.

### అమ్మవారి జననము:

సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితం స్వర్గీయ పృకాపు అప్పన్నదొర దంపతులకు పోలేశ్వరి జన్మించింది. అవతారమూర్తి అగుటచే ఈమె మెరుపుతీగ వలే దేవతా స్త్రీవలే గ్రామస్తుల మధ్య బాల్యం నుంచే ప్రత్యేక జీవన విధానాన్ని కనబరిచింది. తల్లిదండ్రులకు, చిన్ననాటి నుంచి తనతో పెరిగిన మేనత్తకు తప్ప ఆమె ఎవ్వరి కంట కనిపించేందుకు నిరాకరించేది. స్పష్టంగా ఆమెను ఎవరూ చూడలేక పోయేవారు. పోలమాంబకు యుక్త వయస్సు రావటంతో ఆమెకు వివాహం చెయ్యాలని తండ్రి మేనత్తలు నిర్ణయించారు. తాను వివాహం చేసుకోనని గ్రామ దేవతగా అవతరించనున్నానని పోలమాంబ చెప్పిందట వివాహం జరిగిన తరువాతే పేరంటాలుగా గ్రామ దేవతగా అవతరించాలని మేనత్త నచ్చ జెప్పటంతో పోలమాంబ వివాహం చేసుకొనేందుకు అంగీకరించింది. స్వతహాగా అందగత్తె అయిన పోలమాంబ రూపాన్ని వివాహ సమయంలోనైనా ఆమెను చూడవచ్చని గ్రామస్తులు భావించారు. గ్రామస్తుల భావనలకు భిన్నంగా వివాహం చేసుకుంటానని పోలమాంబ ఆంక్ష విధించింది. తనను పెళ్ళి చేసుకోబోయే వ్యక్తి ముట్టుకున్న పూల మాలను మేనత్త చేతుల మీదుగా తెప్పించుకొని మెడలో వేసుకోని వివాహం జరిగిందనిపించింది. వివాహం అనంతరం పల్లకిలో అత్తారింటికి బయలుదేరింది. ఆ సమయంలో నైనా ఆమెను చూడాలని గ్రామస్థులు ఉబలాటపడ్డారు. గ్రామస్తుల కంట పడకుండా మెరుపు తీగ మాదిరిగా ఇంట్లో నుండి పల్లకిలోనికి వెళ్ళింది. భర్త గుర్రంపై ముందు వెళ్తుండగా వెనుక పల్లకిలో మేనత్తతో పోలమాంబ వెళ్తుంది. శంబర గ్రామ పోలిమేరలకు పల్లకి చేరుకోగానే పల్లకిని దించమని బోయలను ఆదేశించింది. పల్లకిని నేలపై దించిన వెంటనే ఆమె సమీపాన గల చెట్టు వెనక్కు వెళ్ళింది. ఎంతసేపటికి ఆమె వెనక్కు రాకపోయే సరికి చెట్టుచాటుకు మేనత్త వెళ్ళి చూడగా అప్పటికే పోలమాంబ పీకలలోతు వరకు భూమి లోపలికి వెళ్ళింది. ఈ దృశ్యాన్ని చూసి దిగ్భ్రాంతి చెందిన మేనత్తతాను నీతో (పోలమాంబతో) వచ్చేస్తాననటంతో సమీపాన భూమిపై అక్షింతలు జల్లమని చెప్పగా మేనత్త అక్షింతలు జల్లగా భూమిలోపల ప్రవేశానికి అవకాశం రావటంతో మేనత్త కూడా తల బాగం కనిపించేలా భూమిలోనికి దిగింది. ఆనాటి నుండి పోలమాంబను గ్రామస్తులు గ్రామ దేవతగా ఆరాధిస్తు ప్రతియేట జాతరను నిర్వహిస్తారు. పోలమాంబ శంబర గ్రామంలో పుట్టి పెరిగినందున గ్రామస్తులంతా పోలమాంబను ఆడపిల్లగా భావిస్తారు. సంక్రాంతి పండుగకు ప్రతి ఆడపిల్ల పుట్టింటికి వెళ్లే ఆనవాయితి ఉంది గనుక పోలమాంబ అమ్మవారిని సంక్రాంతి రోజుకు ముందు వచ్చే మంగళవారం గ్రామంలోనికి తెస్తారు. సంక్రాంతి పండుగ తరువాత వచ్చే మంగళవారం అమ్మవారికి పూజలు నిర్వహించి ఆ తరువాత వచ్చే మంగళవారం అమ్మవారి సిరిమానోత్సవం జరిపించటం అనాధిగా వస్తున్న ఆనవాయితి

### సిరిమానోత్సవం:

పోలమాంబ అమ్మవారి జాతరను వైభవంగా పండుగ చేసుకుంటారు. అమ్మవారు శక్తిస్వరూపిణి. మంగళవారం రోజు పూజారి సిరిమాను రథంపై గ్రామంలోని అన్ని పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారు. ఆ రోజు పూజారిని అమ్మవారి ప్రతిరూపంగా భావిస్తారు. అందువలన సిరిమాను అధిరోహించే పూజారికి అరటిపళ్లు, కొబ్బరికాయలు, చీరలు చూపించి భక్తులు మొక్కుబడులు చెల్లించుకుంటారు. మక్కువ, సాలూరు మండలాలకు సమీపంలో ఉన్న అడవుల్లో లభ్యమయ్యే సుమారు 36 నుండి 42 అడుగుల సిరిమాను కర్ర (తాడిమాను) ను గ్రామపెద్దలు, ట్రస్టు కమిటీ సభ్యులు సిరిమానోత్సవానికి రెండురోజులు ముందుగా గుర్తిస్తారు.

### అమ్మవారి ప్రతిరూపం వేపచెట్టు:

గ్రామ ఆవలి ఒడ్డున ఉన్న వనంగుడి వెనుక ఉన్న వేపచెట్టును అమ్మవారి ప్రతిరూపంగా భక్తులు కొలుస్తుంటారు. పోలమాంబ అమ్మవారు ఈ వేపచెట్టు వద్ద భూమిలో అంతర్ధానం కావడం వలన జాతరకు వచ్చిన భక్తులు వనం గుడి వెనుకనున్న వేపచెట్టుకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, చీరలు, జాకెట్లు పెట్టి, మొక్కుబడి తీర్చుకుంటారు.

